RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 32 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | గురువారం 7-5-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి TELANGANA VANI TELUGU DAILY తెలుగు దినపత్రిక R N I No. APTEL/2012/53127 The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు

# ఆమోదం తెలపండి

### - కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సీఎం రేవంత్ భేటీ

**న్యూఢిల్లీ / హైదరాబాద్** హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం తెలపాలని కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2 సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రో ఫేజ్-1ను ఎల్‌డటీ ఎంఆర్హెచ్ఎల్ ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో ఫేజ్-2, ఫేజ్-3 విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం -- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ -- భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-3కి

2లో..

తారాస్థాయికి చేరిన

## భాషా యుద్ధం

### - కేటీఆర్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్




**హైదరాబాద్** రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించింది. వరంగల్‌లో రైతు సంగ్రామ సభ ఏర్పాటు చేసింది. ఈ సభలో ప్రభుత్వంపై విరుచుకుపడిన కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై వివాదాస్పద పదజాలం వాడటం రాజకీయ వివాదానికి దారి తీసింది. రాహుల్ గాంధీని మోసగాడు అని, కాంగ్రెస్ నాయకులను రైతు రక్తం తాగే దొంగలు అని సంబోధించారు. అంతటితో ఆగకుండా, ఎన్నికల హామీలు అమలు చేయనందుకు వారిని ఉరితీయాలంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి రైతులను కాంగ్రెస్ దగా చేసింది, ఈ దొంగలను నమ్మొద్దు అంటూ కేటీఆర్ చేసిన ప్రసంగం పొలిటికల్ హీట్ పెంచింది. కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు. కేటీఆర్ తన సంస్కారాన్ని మర్చిపోయి మాట్లాడు తున్నారని విమర్శించారు. అధికారం కోల్పోయిన ఫ్రస్ట్రేషన్‌లో కేటీఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు మీ పదేళ్ల పాలనలో రైతులు ఎన్ని కష్టాలు

2లో..

## రైతుల రక్తం తాగిన పార్టీ

# కాంగ్రెస్

### - 'రైతు సంగ్రామ సదస్సు'లో కేటీఆర్ సంచలన కామెంట్స్

**హైదరాబాద్** వరంగల్ వేదికగా సాగుతున్న రాజకీయ పోరాటంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్'పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'రైతు సంగ్రామ

2లో..



## డీఎంకే, తృణమూల్ ఓటమి ఎఫెక్ట్

### - ఐ-ప్యాక్‌తో సంబంధాలు తెంచుకున్నట్లు అఖిలేష్ ప్రకటన



**లక్నో** తమిళనాడులో డీఎంకే కూటమి, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం చవిచూశాయి. ఈ రెండు పార్టీలకు ఐ-ప్యాక్ పనిచేసింది. అయితే ఈ ఓటమి తర్వాత రెండు రోజులకే ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐ-ప్యాక్‌తో సంబంధాలు తెంచుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇందుకు నిధుల కొరత కారణమని ఆయన తెలిపారు. వచ్చే సంవత్సరం ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఐ-ప్యాక్‌తో గత సంవత్సరం ఒప్పందం కుదుర్చుకున్నామని అఖిలేశ్ యాదవ్

2లో..

## సహకరించకుంటే మళ్లీ బాంబు దాడులు మొదలవుతాయి

### - ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక



**న్యూయార్క్** ఒప్పందానికి ఇరాన్ సహకరిస్తే హర్మూజ్ జలసంధి తెరుచుకుని అంతా ప్రశాంతంగా ఉంటుందని, లేదంటే మళ్లీ బాంబు దాడులు మొదలవుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చుకుంటే ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ముగిసిపోతుందని అన్నారు. అప్పుడు ఇరాన్ సహ అందరికీ హర్మూజ్ జలసంధి తెరుచుకుంటుందని పేర్కొన్నారు. ఇరాన్ నుంచి సహకారం లేకుంటే మునుపటి కంటే భీకరస్థాయిలో, మరింత తీవ్రతతో బాంబు దాడులు ఉంటాయని హెచ్చరించారు. యుద్ధం ముగింపు దిశగా ఒప్పందం కుదిరే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. యుద్ధాన్ని ముగించేందుకు, మరింత వివరణాత్మక అణు చర్చల కోసం ఫ్రేమ్ వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు రెండు దేశాలు ఓ ఒప్పందానికి చేరువవుతున్నాయంటూ అమెరికా మీడియా సంస్థ ఒకటి తెలిపింది. అణు కార్యక్రమాల తాత్కాలిక నిషేధానికి ఇరాన్ ముందుకు రావడం, హర్మూజ్ జలసంధిలో ఆంక్షలు ఎత్తివేయడం, ఇరాన్‌కు చెందిన నిధుల విడుదలకు అమెరికా అంగీకరించడం వంటివి ఈ ఒప్పందంలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి.

## నా కాన్వాయ్ కోసం

# ట్రాఫిక్ ఆపొద్దు

### - డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**హైదరాబాద్** సాధారణంగా ముఖ్యమంత్రి వస్తున్నారంటే చాలు రోడ్లపై ఎక్కడికక్కడ వాహనాలను నిలిపేస్తూ ఉంటారు. దీంతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోతూ ఉంటుంది. అయితే హైదరాబాద్ వంటి నగరాల్లో రద్దీ సమయాల్లో సీఎం కాన్వాయ్ కోసం ట్రాఫిక్ నిలిపివేయడం వల్ల రోడ్లపై ప్రజలు నరకయాతన పడుతూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదవి చేపట్టిన తర్వాత తన కాన్వాయ్ కోసం రోడ్లపై వాహనదారులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులు, పోలీసులకు సూచించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా సీఎం రేవంత్ సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. తన కాన్వాయ్ కోసం రోడ్లపై భారీగా ట్రాఫిక్ జాం కావడంతో ప్రజలు ఇబ్బంది పడతారని పేర్కొన్నారు.తాజాగా బుధవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా తన నివాసం నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. సీఎం కాన్వాయ్ వెళ్తున్న మార్గంలో పోలీసులు ట్రాఫిక్ ఆపేయడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్లే సమయంలో వాహనదారులను గంటల తరబడి రోడ్లపై ఆపొద్దంటూ తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.సీఎం కాన్వాయ్ కోసం సామాన్య ప్రజలకు ఆటంకం కలిగించవద్దని కాన్వాయ్ వెళ్లే మార్గంలో కాకుండా ఎదురుగా, అవతలి వైపు వెళ్లే

2లో..

## టీవీకే అధినేత విజయ్‌కు బిగ్ షాక్

### - ప్రభుత్వ ఏర్పాటుకు లభించని గవర్నర్ అనుమతి



**చెన్నై** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రభుత్వ ఏర్పాటుపై నెలకొన్న పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి. విజయ్ నేతృత్వంలోని టీవీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, అధికార పీఠాన్ని అందుకోవడానికి అవసరమైన స్పష్టమైన మ్యాజిక్ ఫిగర్‌ను నిరూపించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. టీవీకే అధ్యక్షుడు విజయ్ రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే, ప్రస్తుతానికి కేవలం 112 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే కాంగ్రెస్‌తో కలిపి ఉన్నందున, 118 మంది మ్యాజిక్ మార్కును చేరుకున్నాకే ప్రమాణ స్వీకారానికి రావాలని గవర్నర్

2లో..



## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో అవినీతి

### - ఫీజు పెంపు పై కవిత వార్నింగ్

**హైదరాబాద్** హైదరాబాదు పబ్లిక్ స్కూల్‌లో అడ్డగోలుగా అవినీతి జరుగుతోందని టీఆర్ఎస్ అధినేత్రి కవిత ధ్వజమెత్తారు. హైదరాబాద్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్య - ఫీజుల నియంత్రణ అనే అంశంపై సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీ, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో అవినీతి పై ప్రభుత్వం స్పందించాలని కోరారు.ఈ అవినీతి,అక్రమాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల్లో కొనసాగుతున్న హెచ్ పీఎస్ ఈ ఏడాది 120 శాతం ఫీజు పెంచిందని చెప్పారు. ప్రభుత్వ స్థలంలో కొనసాగే స్కూళ్లలోనే పరిస్థితి ఇలా ఉంటే బడా ప్రైవేట్ స్కూళ్లలో పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు.హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకే వ్యక్తి గత 14 ఏళ్లుగా అదే పదవిలో కొనసాగుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మైక్రోసాఫ్ట్ సీఈఓ హెచ్‌పీఎస్ పూర్వపు విద్యార్థి అయిన సత్య నాదెళ్ల స్కూలుకు ఇచ్చిన విరాళాలకు లెక్కాపత్రం లేదని ఆమె అన్నారు.ఆ విరాళాలు దారి మళ్లాయని ఆమె ఆరోపించారు. క్యాంపస్‌లో 30 ఎకరాల మేరా భూమిని కబ్జా చేసే పనిలో సీఎం సన్నిహితులు కొందరున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌పీఎస్ పనితీరుపై సమగ్ర సమీక్ష జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

2లో..

RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
గురువారం, మే 7, 2026

## ఏపీకి మరో దిగ్గజ ఎయిర్ కండిషనర్

# తయారీ సంస్థ క్యారియర్

**- శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్**

**- రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి, 3వేల ఉద్యోగాల కల్పన**

**శ్రీసిటీ:** ఏపీకి అంతర్జాతీయ పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడలో బుధవారం ఉదయం అమెరికాకు చెందిన దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ క్యారియర్ ఏసీ తయారీ యూనిట్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు సంస్థ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్ ఛైర్మన్, సీఈవో డేవిడ్ ఎల్ గిట్లిన్ తో కలిసి మంత్రి లోకేష్ క్యారియర్ ఏసీ తయారీ పరిశ్రమకు భూమిపూజ చేశారు. అనంతరం సంస్థ ప్రతినిధులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. దేశంలో క్యారియర్ సంస్థ కార్యకలాపాలు ఐదు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్నాయి. హర్యానాలోని గుర్ గ్రామ్ లో తయారీ యూనిట్, హైదరాబాద్ లో గ్లోబల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఈ సంస్థ కలిగి ఉంది. ఏసీ తయారీరంగంలో పేరుగాంచిన క్యారియర్ గ్లోబల్.. రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో అత్యాధునిక తయారీ యూనిట్ ను స్థాపించనుంది. ఈ ప్లాంట్ హెచ్ వీ ఏసీ(ఉ.ఎం.అ), సంబంధిత ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడమే కాకుండా.. కార్యకలాపాల సామర్థ్యాన్ని, విస్తృతిని పెంచనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 39 ఎకరాలను ప్రజాప్రభుత్వం కేటాయించింది. ఈ కార్యక్రమంలో క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ క్లైమేట్ సొల్యూషన్స్ ఏసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ అండ్ ఆఫ్రికా ప్రెసిడెంట్ మేకేల్ ఎల్.గియర్గెస్, క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్(క్యారియర్ ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ సుందరేశన్ నారాయణన్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, క్యారియర్ గ్లోబల్ కార్పోరేషన్ ఆపరేషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మైక్ డుయిజర్, చీఫ్ పీపుల్ అండ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నడియా విల్లెనెవ్, శ్రీసిటీ కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు ఓడించామని సంబరాలు చేసుకున్న పార్టీలకు ఓటు అనే చెప్పుతో బుద్ధిచెప్పారు.

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



ఇటీవల పార్లమెంట్ లో మహిళా బిల్లు ఓడించామని సంబరాలు చేసుకున్న డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు అనే చెప్పుతో కొట్టి ఓడించి మహిళలే బుద్ధి చెప్పారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డు ఆవరణలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం నిర్మాణంకు ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెడితే మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకూడదు అన్న దురుద్దేశ్యంతో కాంగ్రెస్, వాటి అనుబంధ కూటమి డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో తీవ్రంగా వ్యతిరేకించి బిల్లు ఓడిపోవడానికి కారణం అయ్యాయని, మహిళా బిల్లు ఓడించామని పార్లమెంట్ లోనే సంబరాలు చేసుకున్న కాంగ్రెస్, డి ఎం కె, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలకు ఆనాడే చెప్పాను మీకు తగిన గుణపాఠం తప్పదని, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు ఓటు అనే చెప్పుతో కొట్టి ఓడించి బుద్ధి చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రాబోవు ఆరు నెలల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టి ఆమోదం పొంది మహిళలకు ఇచ్చిన హామీ మేరకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్న ధీమా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు.

## సంచార, దళిత, పీడిత కులాల పిల్లల

# చదువే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

సంచార, దళిత, పీడిత కులాల పిల్లల చదువే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లక్ష్యమని, బేడ బుడగ జంగం కులానికి తెలుగుదేశం పార్టీ ద్వారానే న్యాయం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం నంద్యాల వై ఎస్ ఆర్ నగర్ లోని బేడ బుడగ విద్యార్థుల వసతి గృహంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి కార్యక్రమంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ ను తాను చిన్నప్పటి నుంచి చూస్తున్న, తన కులం బాగుకోసం నిరంతరం పనిచేస్తున్నాడని అభినందించారు. పిల్లల భవిష్యత్ కోసం మనోహర్ లాంటి వారు అవసరం అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి -నారా చంద్రబాబు నాయుడు బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో రెండు సార్లు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్ కు పంపారని, తాను బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ కోసం రెండు సార్లు పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లానని, టీడీపీ మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భరోసా ఇచ్చారు. బిక్షాటనతో సంచార జాతి బిడ్డల చదువుకు దూరంగా ఉంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రంలోనే మొట్ట మొదటగా ప్రత్యేకంగా బుడగ జంగాల అర్బన్ రెసిడెన్సీ వసతి నంద్యాలలో ప్రభుత్వ ఏర్పాటు మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో బేడ బుడగ జంగం కులానికి ఎస్ సి రిజర్వేషన్ కోసం కృషి చేయాలని, నంద్యాల వసతి గృహంకు ప్రభుత్వం స్థలం కేటాయించి శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని, అర్బన్ రెసిడెన్సీయల్ వసతిని అర్బన్ పదం కాకుండా రెసిడెన్సీయల్ గా మార్పుకు చర్యలు తీసుకువాలని, విద్యార్థులకు మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని కోరగా వెంటనే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబ్దరి స్పందించి జిల్లా కలెక్టర్ ద్వారా 40 సెంట్ల ప్రభుత్వ స్థలం వసతి గృహంకు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తున్నామని, బిక్షాటన మాని ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అవరోధించాలని, ఇక్కడ చదివి ఇటీవల 10 వ తరగతి పరీక్షల్లో 450 మార్కులు సాధించిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని, మీకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించాలని టీచర్స్, విద్యార్థులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఎంపీ, డి ఈ ఓ జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష ప్రాజెక్టు కో - ఆర్డినేటర్ నిత్యానందరాజులు, కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఆప్కాబ్ రాష్ట్ర మాజీ చైర్మన్ బి ఎస్ నవీన్ కుమార్, బేడ బుడగ జంగం రాష్ట్ర అధికార ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడు, ఎస్ సి, ఎస్ టి మానిటరింగ్ కమిటీ సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ, హాస్టల్ నిర్వాహకులు గద్దం సుబ్బారాయుడు. జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రభుత్వం వుంటుంది

**- మంత్రి వివేక్**

**మంచిర్యాల** చెన్నూరు నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి భరోసా కల్పించారు. వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని హామీ ఇచారు. వ్యవసాయ శాఖ మంత్రి తో ఇప్పటికే పంట నష్టం పైన మాట్లాడినట్లు పేర్కొన్నారు. త్వరలోనే పంట నష్టంపై సర్వే చేయించి నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చయారు. రైతులెవరూ ఆందోళన చెందొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని సూచించారు. .

## పెళ్లి రోజు సందర్భంగా ఆలయాల్లో

# పూజలు జరిపి తలసాని దంపతులు

**హైదరాబాద్** మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని, సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవార్లను దర్శించుకున్నారు. బుధవారం వారి పెళ్ళి రోజును పురస్కరించుకుని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### బల్కంపేట ఆలయం.....

తమ పెళ్ళి రోజు సందర్భంగా బుధవారం తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పెళ్ళి రోజు సందర్భంగా మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, గుడిగే శ్రీనివాస్ యాదవ్, జితేందర్ శుక్లా తదితరులు శాలువాలతో సత్కరించి పెళ్ళి రోజు శుభాకాంక్షలు తెలిపారు.

### మహంకాళి ఆలయం...

మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, స్వర్ణ దంపతులు తమ పెళ్ళి రోజు సందర్భంగా బుధవారం సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పండితులు తలసాని దంపతులకు ఇూ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పలువురు తలసాని దంపతులను శాలువాలు, పూలమాలతో సత్కరించి పెళ్ళి రోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, తలసాని స్కైలాబ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, నాయకులు గందే నాగులు, కిషోర్, ఆంజనేయులు, కొండాపురం మహేష్ యాదవ్, కుమార్ యాదవ్, ప్రేమ్, బచ్చు మహేష్, రాంమోహన్ యాదవ్, ఓదెల సత్యనారాయణ, సంజయ్, మహేందర్, ఆనంద్, అబ్బాస్, అరుణ్ భట్, అభిషేక్ తదితరులు ఉన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**- శ్రీనిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ మండే ధర్మేంద్ర**




మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని,మహిళల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని పల్నాడు,గుంటూరు,బాపట్ల కృష్ణా జిల్లాల శ్రీనిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ మండే ధర్మేంద్ర అన్నారు.మండల కేంద్రమైన అమరావతిలో ల్యాంప్ ,జన చైతన్య సమితి (జె సి ఎస్)స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జ్యూట్ తో పలు రకాల వస్తువుల తయారీపై శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళవారం సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మేంద్ర మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు ల్యాంప్,జె సి ఎస్ స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన శిక్షణను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగాలననే లక్ష్యంతో చేయూతనందిస్తుందన్నారు. గుంటూరు జిల్లా శ్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ మహిళలు శిక్షణ పొంది ఖాళీగా ఉండకుండా ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా నేర్చుకున్న జ్యూట్ బ్యాగుల ద్వారా లబ్ధి పొందాలన్నారు.ల్యాంప్ సంస్థ డైరెక్టర్ సాల్మన్ పాల్ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు జూట్ పై ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,ల్యాంపు సంస్థ ప్రతినిధులు తురక మంగయ్య,కొండపల్లి వెంకటేశ్వరరావు,షేక్ బాజీ, జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరు సాంబశివరావు,షేక్ సుభాని,బెజ్జం నాగేశ్వరరావు, శిక్షకురాలు జుబేదా ఖాతున్, తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

# మల్కాజ్‌గిరి సీపీ సుమతి కీలక ఆపరేషన్..

**- వేధింపులపై స్వయంగా రంగంలోకి**

**మల్కాజ్‌గిరి** మహిళల భద్రతపై కట్టుదిట్టమైన చర్యల భాగంగా మల్కాజ్‌గిరి సీపీ సుమతి స్వయంగా రంగంలోకి దిగిన సంఘటన సంచలనంగా మారింది. మంగళవారం అర్ధరాత్రి సమయంలో సీపీగా కాకుండా సాధారణ మహిళగా బస్టాండ్‌లో నిలబడి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా సాధారణ మహిళలకు ఎదురయ్యే వేధింపులను ప్రత్యక్షంగా అనుభవించిన సీపీ సుమతి, అక్కడ ఉన్న కొంతమంది పోకిరీల ప్రవర్తనను గమనించారు. సమాచారం ప్రకారం, దాదాపు 40 మంది వరకు ఆమెను చుట్టుముట్టి అసభ్యంగా ప్రవర్తించినట్లు గుర్తించారు.

తక్షణమే అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగడంతో వారందరినీ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు కౌన్సెలింగ్ కూడా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ ఆపరేషన్ ద్వారా మహిళల భద్రతపై పోలీసుల కట్టుదిట్టమైన వైఖరి స్పష్టమవుతుందని, ఇటువంటి వేధింపులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# టీవీకే అధినేత విజయ్‌కు బిగ్ షాక్

సూచించినట్లు సమాచారం. అతిపెద్ద పార్టీగా విజయ్‌ను ఆహ్వానించే వెసులుబాటు ఉన్నప్పటికీ, సంక్షోభం తలెత్తకుండా ఉండేందుకు ముందుగానే మెజారిటీకి అవసరమైన సంతకాలతో కూడిన జాబితాను గవర్నర్ కోరుతున్నారు. కూటమి రాజకీయాల్లో విజయ్ ఆశించిన స్థాయిలో మద్దతు లభించడం లేదు. డీఎంకే కూటమి నుంచి బయటకు వస్తాయనుకున్న వామపక్షాలు, విడుతలై చిరుతైగల్ కట్చి , ముస్లిం లీగ్ వంటి పార్టీలు తాము డీఎంకేతోనే ఉంటామని ప్రకటించాయి. దీంతో విజయ్‌కు ప్రస్తుతం కాంగ్రెస్‌లోని ఐదుగురు ఎమ్మెల్యేలు తప్ప మరే ఇతర ప్రధాన పార్టీ మద్దతు లభించలేదు. సిద్ధాంతపరంగా భిన్నమైన అన్నాడీఎంకే మద్దతు కూడగట్టడం కూడా విజయ్‌కు అగ్నిపరీక్షగా మారింది. ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకేలో నెలకొన్న అంతర్గత పరిణామాలు విజయ్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

సుమారు 35 మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు విజయ్‌కు మద్దతు ఇవ్వాలని యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నా, పార్టీ అధినేత పళనిస్వామి మాత్రం ఇప్పటికీ మౌనం పాటిస్తున్నారు. ఒకవేళ అన్నాడీఎంకే గనుక మద్దతు ఇవ్వకుంటే, విజయ్ ప్రభుత్వం ఏర్పడినా అది స్వల్పకాలికంగానే ఉండే ప్రమాదం ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఎన్నికల ప్రచారంలో ద్రావిడ పార్టీల అవసరం లేదని, ఒంటరిగానే పోరాడతానని చెప్పిన విజయ్.. ఇప్పుడు మెజారిటీ కోసం ఇతర పార్టీల వాకిట నిలబడటంపై విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్‌తో చేతులు కలపడం ఆయన స్వయంశక్తి నినాదానికి విరుద్ధమని డీఎంకే శ్రేణులు ఎద్దేవా చేస్తున్నాయి. అధికార దాహంతోనే విజయ్ తన రాజకీయ విలువలను పక్కన పెట్టారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ప్రభుత్వ ఏర్పాటుకు గడువు సమీపిస్తుండటంతో విజయ్ తన క్యాంపును పటిష్టం చేసే పనిలో పడ్డారు. అన్నాడీఎంకే అసమ్మతి ఎమ్మెల్యేలతో పాటు, స్వతంత్రులతోనూ రాయబారాలు నడుపుతున్నారు. మరోవైపు పరాజయం పాలైన డీఎంకే, ఉదయనిధి స్టాలిన్ నేతృత్వంలో ప్రతిపక్ష హోదాలో బలమైన ముద్ర వేసేందుకు సిద్ధమవుతోంది. మొత్తం మీద తమిళనాడులో విజయ్ పట్టాభిషేకం జరుగుతుందా లేక రాజకీయ అనిశ్చితి నెలకొంటుందా అన్నది మరికొద్ది గంటల్లో తేలనుంది.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం తెలపండి

సంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎస్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తారాస్థాయికి చేరిన భాషా యుద్ధం

పద్దారో ఆత్మవిమర్శ చేసుకోవాలి అని హితవు పలికారు. కేటీఆర్ భాషను చూస్తుంటే ఆయనకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని అర్థమవుతోందని, బూతులు తిడితే నాయకుడు కాలేరని మహేష్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. మంత్రి సీతక్క సైతం కేటీఆర్ వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ చదువుకున్న వారు, కొంత మంచి పేరున్న వారు ఇలాంటి వెకిలి వ్యాఖ్యలు చేసి జోకర్ కావద్దు అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం వంటి హామీలను అమలు చేస్తుంటే, ఓర్వలేక విషం చిమ్ముతున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు అధికారం పోయిందని పిచ్చి పట్టింది, అందుకే బూతులు మాట్లాడుతున్నారు. రాహుల్ గాంధీ వంటి నాయకుడిని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు అని సీతక్క స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగట్టడం రాజ్యాంగబద్ధమైన హక్కు. కానీ, ఆ నిరసనను వ్యక్తులపై బూతులతో చేయడం వల్ల అసలు సమస్య పక్కదారి పడుతోంది. వరంగల్ సభలో రైతుల రుణమాఫీ, బోనస్ వంటి అంశాలపై క్షేత్రస్థాయి ఆధారాలతో కేటీఆర్ మాట్లాడి ఉంటే ప్రభుత్వానికి ఇబ్బంది కలిగేదని కానీ, ఆయన వాడిన భాష వల్ల ఇప్పుడు చర్చంతా కేటీఆర్ సంస్కారం చుట్టూనే తిరుగుతోందని అంటున్నారు. ఫ్రస్ట్రేషన్ తో తిడితే ప్రజల్లో సానుభూతి రాదని, అది కేవలం రాజకీయ రచ్చకు మాత్రమే దారితీస్తుందని అంటున్నారు.

# రైతుల రక్తం తాగిన పార్టీ కాంగ్రెస్

సదస్సు'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, వరంగల్ నగరాన్ని కాకతీయుల పౌరుషానికి నిదర్శనమైన గడ్డగా అభివర్ణించారు. చారిత్రాత్మక నేపథ్యం ఉన్న ఈ నగరం నుంచి పోరాటాల విల్లు ఎక్కుపెడితే, రైతన్నలకు ద్రోహం చేసిన వారి గుండెలు భయంతో వణుకుతాయని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలను సాక్ష్యాధారాలతో సహా ఎండగట్టడమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. దాదాపు నాలుగేళ్ల క్రితం ఇదే వరంగల్ గడ్డపై కాంగ్రెస్ అగ్రనేతలు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి 'రైతు డిక్లరేషన్' పేరిట అనేక వాగ్దానాలు చేశారని ఆయన గుర్తు చేశారు. గత ఆరు దశాబ్దాల పాటు అధికారంలో ఉండి రైతుల రక్తం తాగిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల సమయంలో మాత్రం 'కొంగజపం' చేస్తూ మాయమాటలతో అధికారాన్ని చేజిక్కించుకుందని ఆయన విమర్శించారు. రైతు డిక్లరేషన్‌లో పొందుపరిచిన 34 హామీలు ఇప్పుడు ఏ గాలిలో కలిసిపోయాయని ఆయన సూటిగా ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై తన విమర్శలను మరింత ఉధృతం చేస్తూ, రైతు డిక్లరేషన్ అనేది కేవలం ఒక బోగస్ పత్రమని, అది ప్రజలను వంచించేందుకు రూపొందించిన చిత్తు కాగితమని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలు రైతులకు మేలు చేసే 'మేళాలు' కావు, అవి కేవలం 'దగా మేళాలు' అని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు 100 రోజుల్లోనే అన్ని హామీలను నెరవేరుస్తామని ప్రగల్భాలు పలికి, ఇప్పుడు నెలలు గడుస్తున్నా అతీగతీ లేకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన అన్నదాతలు నేడు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు రైతులకు ఇచ్చిన హామీలను కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఎకరాకు రూ. 10 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తే, తాము అధికారంలోకి వస్తే రూ. 15 వేలు ఇస్తామని ఆశ చూపిన కాంగ్రెస్, ఇప్పటివరకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేదని ధ్వజమెత్తారు. "దొంగలొస్తున్నారు జాగ్రత్త" అని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఫోటోలను పోలీస్ స్టేషన్లలో అంటించే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. చెడ్డీ గ్యాంగ్ కంటే కాంగ్రెస్ గ్యాంగ్ రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు.చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలపై కేటీఆర్ సెటైర్లు వేశారు. ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి 69 పైసలైనా తెచ్చారా అని నిలదీశారు. రాష్ట్రంలో వడ్ల కొనుగోళ్ల ప్రక్రియలో విపరీతమైన జాప్యం జరుగుతోందని, ఇదే పరిస్థితి కొనసాగితే రైతులు ఆగ్రహంతో కాంగ్రెస్ నాయకులను ఊరూరా తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ విశ్రమించదని, క్షేత్రస్థాయిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని కేటీఆర్ పునరుద్ఘాటించారు.

# డీఎంకే, తృణమూల్ ఓటమి ఎఫెక్ట్

తెలిపారు. ఐ-ప్యాక్ టీమ్ తమతో కొన్ని నెలలు పని చేసిందని, కానీ నిధుల కొరత కారణంగా దానిని కొనసాగించలేకపోతున్నామని వెల్లడించారు.బెంగాల్‌లో టీఎంసీ, తమిళనాడులో డీఎంకే ఓటమి నేపథ్యంలో ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఐప్యాక్ ఒప్పందాన్ని ఎందుకు రద్దు చేశారని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. "మా వద్ద నిధులు లేవు. మీరు (మీడియా) మాకు నిధులు ఇస్తే మరో కంపెనీని ఎన్నికల కోసం నియమించుకుంటాం" అని అఖిలేష్ సరదాగా అన్నారు. కానీ, ఐప్యాక్ పని చేసిన రెండు పార్టీలు ఓడిపోయిన అనంతరం అఖిలేష్ యాదవ్ నుంచి ఈ ప్రకటన రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.పశ్చిమ బెంగాల్ ఎన్నికల తీరును అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. దీనిని సుప్రీంకోర్టు వెంటనే సుమోటోగా స్వీకరించాలని కోరారు. ఓట్ల లెక్కింపు వీడియో రికార్డింగును ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. బెంగాల్‌లో చోటు చేసుకున్న పరిణామాలు వచ్చే సంవత్సరం ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్‌లో పునరావృతమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## నా కాన్వాయ్ కోసం

# ట్రాఫిక్ ఆపొద్దు

వాహనాలను ఆపి ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి తాజాగా ఇచ్చిన ఆదేశాలతో డీజీపీ సీవీ ఆనంద్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.రాష్ట్రంలో ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా త్వరలోనే కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. ఇందుకోసం ప్రత్యేకంగా ట్రాఫిక్ బ్యూరోను ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ వెల్లడించారు. ఇక నుంచి సీఎం, వీఐపీ కాన్వాయ్‌లు వెళ్లే సమయంలో ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేయకూడదని నిర్ణయించారు. ఒకవైపు సీఎం కాన్వాయ్ వెళ్తే మరోవైపు సింగిల్ లైన్‌లో మిగిలిన వాహనాలను అనుమతించేలా ప్రణాళికలు రెడీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రోడ్లపై రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను ముందుగానే రెడీ చేసుకోవాలని ట్రాఫిక్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలని పేర్కొన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో అవినీతి

### దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ స్కూల్స్

ఇక పెరుగుతున్న ఫీజులపై మాట్లాడిన కవిత ఫీజు నియంత్రణ చట్టాలను తుంగలో తొక్కే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీలను అరికట్టాల్సిన ముఖ్యమంత్రే ప్రైవేట్ స్కూల్ ప్రారంభోత్సవాలకు వెళుతున్నారని ఎద్దేవా చేశారు.ఫీజుల విషయంలో దోపిడీని అరికట్టాల్సిందే అని డిమాండ్ చేసిన కవిత ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే మాత్రం ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు.ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా జీవో జారీచేయాలని డిమాండ్ చేశారు.
తెలంగాణలో విద్య వైద్యం కోసమే కుటుంబాలు 60 నుంచి 70శాతం వరకు వారి ఆదాయాన్ని ఖర్చు చేస్తున్నారని గుర్తుచేశారు. తమ పిల్లలకు మంచి చదువులు చెప్పించాలనే తల్లిదండ్రుల బలహీనతను ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఆసరాగా చేసుకుని భారీగా ఫీజులు పెంచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వానికి హెచ్చరిక

ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టకపోగా...ఫీజు రీయింబర్స్ మెంట్ ను కూడా బొందపెట్టే కుట్ర ఈ ప్రభుత్వం చేస్తోందని కవిత మండిపడ్డారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ఎంఎస్-7 జీవో తో ఫీజు రీయింబర్స్ మెంట్ కు మంగళం పాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు.తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధికారంలోకి వస్తే ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో కూడా పేదలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తామని మరోసారి తేల్చి చెప్పారు.ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని కవిత హెచ్చరించారు.త్వరలోనే తమతో కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేస్తామని చెప్పారు.

తెలంగాణ వాణి



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- జగన్నాధపురం రైతు వేదికలో సంక్షేమ సదస్సులు పాల్గొన్న కొత్వాల
- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ (తెలంగాణ వాణి)** రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నదని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నది. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం రైతు వేదికలో పాల్వంచ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు సంక్షేమ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. రైతు రుణమాఫీ, ఎకరానికి రెండు దఫాలుగా 12 వేల రూపాయలు రైతు భరోసా, రైతు భీమా, రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర తోపాటు సన్న ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్, రైతు వేదికలో రైతులకు శాస్త్రవేత్తల ద్వారా పంటల మెళు కువలు శిక్షణ వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. రైతు సహకార వారోత్సవాలలో రైతులు పాల్గొని, సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో లిజిల్లా సహకారాధికారి ఏ. శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి బాబూ రావు, హార్టికల్చర్ ఆఫీసర్ జె.కిషోర్, లేబర్ ఆఫీసర్ బిన్.రాజు, డీసీసీబీ మేనేజర్ ఏ.స్వప్న, యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజా ప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం. జయశ్రీ, మండల వ్యవసాయ శాఖాధికారి పి. శంభో శంకర్, సొసైటీ సీఈఓ జి.లక్ష్మి నారాయణ, సొసైటీ డైరెక్టర్లు జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మాజీ ఎంపీటీసీ భూక్యా శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, గంధం వీచిన రామయ్య, బి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులసమస్యల

# పట్లయాజమాన్యం మొండి వైఖరివిడనాడాలి

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసిన కాంట్రాక్టు కార్మికులు



**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని,తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– (ఏఐటియుసి) కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం నాడు కార్పొరేట్ పరిధిలోని వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికుల అడ్డా వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పెరిగిన కరువు భత్యం మార్చి నెలలో సెంట్రల్ లేబర్ డిపార్ట్మెంట్ వారు రిలీజ్ చేసినారు. దానిని ఏప్రిల్ నెల మధ్యలో సింగరేణి యాజమాన్యం అంతర్గత సర్క్యులర్ విడుదల చేయవలసి ఉన్నదని కానీ నేటి వరకు విడుదల చేయకపోవడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన వేతనాలు కలిపి చెల్లించడంలో తీవ్ర ఆలస్యం జరుగుతుందని విమర్శించారు. టెండర్ లోని ఆర్డర్ ప్రకారం పెరిగిన కరువు భత్యం ఎప్పటికప్పుడు వెంటనే వేతనాల్లో కలిపి చెల్లించాలని ఉన్నప్పటికీ అలా ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. కనీస వేతనం రు.556 చొప్పున చెల్లించాల్సి ఉండగా రు. 541 చొప్పున ఎలా చెల్లిస్తారు అని ప్రశ్నించారు.ఇది కనీస వేతనాలు చెల్లింపు చట్టం 1948 ఉల్లంఘన కిందకు రాదా అని ఆయన ప్రశ్నించారు. ఈఎస్ఐ అమలులో ఎందుకు ఇంత నిర్లక్ష్యం అని ప్రశ్నించారని, చట్టబద్ధంగా ఫిబ్రవరి 12వ తేదీన జరిగిన సార్వత్రిక సమ్మెలో కాంట్రాక్ట్ కార్మికుల పాల్గొన్నారు. దానికి పెనాల్టీ లో మిహాయింపు విషయములో ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. దీని మూలంగా సింగరేణి వ్యాపితంగా కాంట్రాక్టర్లు, కాంట్రాక్ట్ వర్కర్స్ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ గా అప్డేట్ అయిన నేపథ్యంలో బి కేటగిరి వేతనాలు అమలకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ భాస్కర్, వీరయ్య, విక్రమ్,రమేష్ పాసి, నరేష్,సంపత్,సునీల్, గురుమూర్తి,కృష్ణ,సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏరియా ఇంజనీర్

# సూర్యనారాయణ రాజుకు సన్మానం



**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)** కొత్తగూడెం ఏరియాలో ఇంజనీర్గా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, కార్మికులతో సత్సంబంధాలు నెలకొల్పి, సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించిన సూర్యనారాయణ రాజు బదిలీపై ఎస్ టి పిపి కు వెళ్తున్న సందర్భంగా, ఆర్సీహెచ్పీ కార్మికులు బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ సూర్యనారాయణ రాజు కొత్తగూడెం ఏరియా లో తమ పదవీకాలంలో కార్మికుల సంక్షేమం,సమస్యల పరిష్కారం,బొగ్గు ఉత్పత్తి ఉత్పాదక, పనితీరు మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ చూపారని తెలిపారు.కార్మికుల పట్ల ఆయన చూపిన సానుభూతి, పరిపాలనా నైపుణ్యం, సమయోచిత నిర్ణయాలు ఆయనను ప్రత్యేక వ్యక్తిత్వంగా నిలబెట్టాయని కొనియాడారు.అలాగే, యాజమాన్యం కార్మికుల మధ్య సమన్వయం కల్పించడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు. అయితే అందువల్ల కార్మికుల విశ్వాసాన్ని చూడగొన్నారని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఆయన ఇలాగే ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తూ మరింత ఉన్నత పదవులను అలంకరించాలన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఆర్ సి హెచ్ పి హెచ్ఓడి అజ్మీరా శ్రీనివాస్, డివై ఎస్ఈ లింగ, జూనియర్ ఇంజనీర్ రవి, ఎఐటియుసి సహాయ కార్యదర్శి గట్టయ్య, సురేందర్,మురళి, ఐ ఎన్ టీ యు సి నాయకులు కుమార్,అనిల్, ఆర్ సి హెచ్ పి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

- నిత్యావసరాల ధరల నివారణకు చర్యలు చేపట్టాలి
- ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించాలి
- దేశంలో ఇంధన కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేస్తాం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- సిపిఐ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ప్లకార్డులు, ఖాళీ సీలిండర్లతో ధర్నా



**కొత్తగూడెం (తెలంగాణ వాణి)** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశప్రజలకోసం కాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుండంవల్లే సామాన్య ప్రజలపై నిత్యావసర భారాలు విపరీతంగా పెరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాళీ సిలిండర్లు, ప్లకార్డులతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భగా కూనంనేని మాట్లాడుతూ ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలతో సామాన్యుడి వంటిల్లు మండుతుంటే ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నిత్యావసరాల ధరల నివారణకు చిత్తశుద్ధితో చర్యలు చేపట్టకుండా, కార్పొరేట్ శక్తుల దోపిడీకి ఎర్రటి తివాచీ పరుస్తున్నారని మండిపడ్డారు. ప్రజాపంపిణీ వ్యవస్థను అటకెక్కించి పేదల నోటికాడ కూడును లాగేస్తున్నారని, వెంటనే పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించి నెరవేర్చాల్సింది పోయి, వాటిని వ్యాపార వస్తువులుగా మార్చడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఇంధన కొరతపై ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళికే లేదని, ఇప్పటికైనా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సామాన్యుడి గొంతుకై నిలబడతామని, ఈ పోరాటాలను గ్రామ గ్రామానికి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, ఎస్ కె ఫహీమ్, దీటి లక్ష్మీపతి, కె రత్నకుమారి, మునిగడప పద్మ, కార్పొరేటర్లు, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కేంద్రంగా

# రైల్వే డివిజన్ పరిశీలనలో ఉంది

- ఎంపీ వద్దిరాజు వినతికి స్పందన
- ప్రత్యుత్తరం రాసిన రైల్వే మంత్రి వైష్ణవ్



కొత్తగూడెం (తెలంగాణ వాణి) భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేసే అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు రాసిన లేఖలో రైల్వే డివిజన్ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ ఏర్పడి వందేళ్లకు చేరువవుతున్న సందర్భంగా, దాని చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ.. కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం నుంచి కిరండోల్, మల్కాన్ గిరి, కొవ్వూరు రైల్వే లైన్లు ఏర్పడితే తెలంగాణ, ఛత్తీస్ ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉంటుందని ఆయన మంత్రికి వివరించారు. ఈ వినతికి స్పందించిన అశ్విని వైష్ణవ్ ఈ సూచనను రైల్వే ఉన్నతాధికారుల పరిశీలనకు పంపామని, పూర్తికాగానే తదుపరి చర్యలు చేపడతామని కేంద్రమంత్రి ఎంపీ రవిచంద్ర కు రాసిన ప్రత్యుత్తరంలో బదులిచ్చారు.

# గ్రామాలలో నిరంతర విద్యుత్ సౌకర్యం

- రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క
- చిన్నబోయినపల్లిలో 11కేవీ విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం



ములుగు (తెలంగాణ వాణి):ఏజెన్సీ గ్రామాలలో నిరంతర విద్యుత్ సౌకర్యం ఉండేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో రూ.1.46 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలోని అన్ని గ్రామాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సౌకర్యం అందించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి అనసూయ సీతక్క తెలిపారు. చిన్నబోయినపల్లి 1.46 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఉప విద్యుత్ కేంద్రం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని ఈ ఉపకేంద్రం ద్వారా సుమారు చుట్టుపక్కల 14 గిరిజన గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా

# మంద తిరుమల్ రెడ్డి నియామకం



మందమర్రి (తెలంగాణ వాణి విలేకరి) కాంగ్రెస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడిగా మంద తిరుమలరెడ్డి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మంద తిరుమల్ రెడ్డి ని పలు వురు కాంగ్రెస్ కార్యకర్తలు, సన్ని హితులు శాలు వాలతో సన్మానించి అభి నందనలు తెలిపారు. అనంతరం తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మ కం మందమర్రి పట్టణ అధ్యక్షుడిగా నియమించి న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రఘు నాథరెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపు తున్నానని అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా నని, పట్టణ ప్రజల సమ స్యల పరిష్కారానికి కట్టు బడి పనిచేస్తానని తెలి పారు. ప్రతి కార్యకర్తతో కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు.

# కొత్త షెడ్యూలు ద్వారానే ఇంటర్ అడ్మిషన్‌లు



**నిజామాబాద్ మే 06: (తెలంగాణ వాణి ప్రతినిధి)** ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల ప్రకటించిన అడ్మిషన్ షెడ్యూలు రద్దు చేసినందున ప్రభుత్వ, ప్రైవేటు,ఎయిడెడ్, రెసిడెన్షియల్, ఇతర గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియ నిలిపివేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. కొత్త షెడ్యూలు వచ్చిన తర్వాత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు.విద్యార్థిని విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ఇంటర్ కళాశాలలో ఇప్పుడే చేరరాదని, ప్రైవేట్ కళాశాలల లో ఎవరు ఫీజులు చెల్లించరాదని ఆయన స్పష్టం చేశారు. ఇంటర్ బోర్డు నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా అడ్మిషన్లను నిర్వహించినట్టు తమ దృష్టికి వస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.అలాగే ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులకు ఇప్పుడే కొన్ని ప్రైవేట్ కళాశాలలో తరగతులు ప్రారంభం చేయాలని నిర్ణయించి నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా తరగతులు నిర్వహించటానికి వీలులేదని, ప్రస్తుతం సెలవులలో తరగతులు ఇంటర్ బోర్డు ఆదేశం ధిక్కరించి తరగతులు నిర్వహించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి హెచ్చరించారు

## ధాన్యపు సంచులు నిల్వ చేయడానికి

# అదనపు స్థలాలు సమకూర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ (తెలంగాణ వాణి ప్రతినిధి) ధాన్యపు సంచులు నిల్వ చేయడానికి ముందు జాగ్రత్తగా అదనపు స్థలాలు సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం సారంగాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోదామును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదామును వెంటనే సిద్ధం చేయాలన్నారు. అవసరమైతే అదనంగా ధాన్యపు సంచులు నిలువ చేయడానికి స్థలాలను అన్వేషించాలని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ధాన్యాన్ని అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. సిసి కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్ విజయ కాంతారావు, ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మరో రెండు ఆర్ ఓబిలకు కేంద్రం “స్పెషల్ రైల్వే ప్రాజెక్టులు”గా

# గుర్తించడం పట్ల ఎంపీ అర్వింద్ హర్షం

**- కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే శాఖా మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు**

**- పార్లమెంట్లో 10 ఆర్ ఓ బిల నిర్మాణాలు పూర్తి చేయడమే లక్ష్యం - ఎంపీ అర్వింద్**

**నిజామాబాద్ మే 06: (తెలంగాణ వాణి ప్రతినిధి)** నిజామాబాద్ జిల్లాలో మరో రెండు ఆర్వోబీల నిర్మాణాలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందల్వాయి మరియు జానకంపేట్ గూడ్స్ షెడ్ ల వద్ద ఆర్వోబీల నిర్మాణాలను చేపట్టాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను, రైల్వే ఉన్నతాధికారులను కలసి పలుమార్లు విజ్ఞప్తులు అందించిన విషయం తెలిసిందే .తాజాగా నిజామాబాద్ జిల్లాలో ప్రజల దీర్ఘకాలిక రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాన్ని హర్షిస్తూ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని జాన్కంపేట్--నిజామాబాద్ వద్ద ఎల్ సి 190ఏ, అలాగే ఇందల్వాయి--సిర్నాపల్లి మధ్య ఎల్ సి 198 ల వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జ నిర్మాణాలను “ స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్” కింద గుర్తిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం, రైల్వే చట్టం -1989 లోని సెక్షన్ 2, క్లాజ్ (37 ఏ) ప్రకారం లభించిన అధికారాలను వినియోగిస్తూ, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రాజెక్టును జాతీయ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కేంద్రం చేర్చడం ఎంతో ప్రాముఖ్యమైన నిర్ణయమని ఎంపీ పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా తక్షణమే భూసేకరణ చేపట్టే అవకాశం కలుగుతుందని,పరిపాలన అనుమతులుత్వరితగతిన లభిస్తాయని,భూమి స్వాధీనం ప్రక్రియ వేగవంతం అవుతుందని, టెండర్లు, ప్రాజెక్ట్ అమలు వేగంగా పూర్తవుతుందని,కేంద్ర నిధుల సమీకరణ సులభమవుతుందని,ముఖ్యంగా ప్రజల భద్రత పెరిగి రైలు--వాహన ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన తెలిపారు.అదేవిధంగా, ఈ ఆర్ ఓ బీ ల నిర్మాణం పూర్తయ్యే ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గి, గ్రామీణ--పట్టణ ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడి, జిల్లా అభివృద్ధికి మరింత వేగం చేకూరుతుందని ఎంపీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కనీసం 10 ఆర్ ఓ బీ ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని పార్లమెంట్ స్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత, ట్రాఫిక్ సౌకర్యం, మరియు ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మరిన్ని లెవెల్ క్రాసింగ్‌లను ఆర్ ఓ బీ లుగా మార్పిడి చేయించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కొనసాగిస్తామని చెప్పారు.అదనంగా, అమృత్ భారత్ కింద నిజామాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.53 కోట్లతో చేపడుతున్న పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఎంపీ తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు అందించే దిశగా ఈ పనులు త్వరలో పూర్తి కానున్నాయని పేర్కొన్నారు. ఇటీవల నిజామాబాద్ మీదుగా నడిచే పలు రైళ్లను స్పెషల్ రైళ్ల నుంచి రెగ్యులర్ రైళ్లుగా మార్చడం వల్ల ప్రయాణికులకు మరింత సౌలభ్యం కలిగిందని ఆయన అన్నారు. దీనివల్ల రైలు సౌకర్యాలు స్థిరపడటంతో పాటు, జిల్లాకు రవాణా పరంగా మరింత బలం చేకూరుతుందని తెలిపారు.ప్రజల అవసరాలను గుర్తించి ఈ ప్రాజెక్టులను “స్పెషల్ రైల్వే ప్రాజెక్ట్” కింద చేర్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా రైల్వే శాఖకు మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు.



# నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డా రాజశ్రీ**

**నిజామాబాద్ మే 06: (తెలంగాణ వాణి ప్రతినిధి)** నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భస్తపూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ అధ్యక్షతన డిఎంహెచ్వో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి స్కానింగ్ కేంద్రాన్ని రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించాలని, రేడియాలజిస్టులు మరియు గైనకాలజిస్టులు స్కానింగ్ చేయుటకు అర్హులని అదేవిధంగా కార్డియాలజిస్ట్ మరియు ఆప్తమాలజిస్ట్ కూడా స్కానింగ్ చేయవచ్చు అన్నారు.పి సి పి ఎన్ డి టి చట్టం ద్వారా నమోదు అయినా వైద్యులు మాత్రమే స్కానింగ్ మిషన్లను వాడాలి నమోదు కానీ వైద్యులు స్కానింగ్ మిషన్ల ద్వారా గర్భిణీ స్త్రీలను స్కానింగ్ చేయరాదని తెలియజేసినారు. ఏ వైద్యులు అయితే స్కానింగ్ మిషన్ కొనదలచినారో వారు ముందుగా జిల్లా వైద్యాధికారి కార్యాలయం నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ వో సి) తప్పనిసరిగా తీసుకోవాలి. తర్వాత స్కానింగ్ మిషన్ వచ్చిన ఫార్మ్ బి సర్టిఫికెట్ లో కొత్త స్కానింగ్ మిషన్ వివరాలు అలాగే దానిని ఉపయోగించే వైద్యుని వివరాలు ఉండాలి అని తెలియజేసినారు. అదేవిధంగా స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు అమ్మాయా, అబ్బాయా అని తెలియజేయరాదని, ఒకవేళ చట్టం నియమ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా పుట్టబోయే శిశువు అమ్మాయి అని తెలియజేసి, వెంటనే గర్భ విచ్చిత్తి కి పాల్పడినట్లయితే వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో వైద్యుల సమయపాలన వేళలను చార్ట్ ద్వారా ప్రదర్శించాలని తెలియజేశారు. జిల్లాలో మొత్తం 131 స్కానింగ్ కేంద్రాలు పనిచేస్తున్నాయని వీటిలో 87 నిజామాబాద్ డివిజన్లో, 30ఆర్మూర్ డివిజన్లో, 14 బోధన డివిజన్లో ఉన్నాయన్నారు. గత మూడు నెలల్లో జిల్లాలో 96 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేశామన్నారు. స్కానింగ్ యొక్క ఫామ్ ఎఫ్ పైన ప్రతి గర్భిణీ స్త్రీ యొక్క పేరు ,వయస్సు, లింగం, చివరిసారి రుతుస్రావం అయిన తేదీ, అన్ని రకాల ప్రమాదా లక్షణాలను వ్రాయాలన్నారు. రాష్ట్రంలో కానీ ,జిల్లాలో కానీ, ఏ స్కానింగ్ కేంద్రాన్ని అయినా కేంద్ర తనిఖీ బృందాలు జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఎప్పుడైనా ఎక్కడైనా తనిఖీ చేసే అధికారం ఉందన్నారు. ప్రతి స్కానింగ్ నకు డాక్టర్ యొక్క సిఫారసు ధ్రువపత్రం తప్పకుండా అవసరమని, ఈ సమావేశంలో నాలుగు ఆసుపత్రిలోని స్కానింగ్ కేంద్రా లకు అనుమతించిడం జరిగిందని తర్వాత జిల్లా కలెక్టర్ అనుమతి కోసం పంపించడం జరుగుతుందన్నారు.

పి సి పి ఎన్ డి టి చట్టాని ఉల్లంఘించడం ద్వారా సమాజంలో స్త్రీ పురుషుల యొక్క నిష్పత్తి తగ్గిపోతున్నదని పుట్టబోయే శిశువు అమ్మాయి అయినా అబ్బాయి అయినా అందరూ సమానమే అని ప్రజల్లో విస్తృతంగా అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు రేడియాలజిస్ట్ డాక్టర్ నిషిత, గైనకాలజిస్ట్ డాక్టర్ నీ షాత్ ,చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ శరత్ చంద్ర ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుప్రియ ,డాక్టర్ శిఖర, డాక్టర్ శ్వేత, డాక్టర్ వెంకటేష్, డి హెచ్ ఈలు వేణుగోపాల్ , ఘన్పూర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని

# మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

నిర్మల్ (తెలంగాణ వాణి ప్రతినిధి) జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి ను, కోర్టు కార్యాలయంలో పూలమొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు సమావేశమయ్యి పలు అంశాలపై చర్చించారు.



## అన్నదాతల అవగాహన సదస్సు

# కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్



**సంగారెడ్డి :నారాయణఖేడ్,మే 06 (తెలంగాణ వాణి ప్రతినిధి)** నిజాంపేట్ మండలంలోని నాగ్ధర్ గ్రామంలో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి శాస్త్రవేత్తలు వచ్చి రైతులు ఏ విధంగా వ్యవసాయం చేసుకోవాలి సూచించారు మరియు ఎరువులు (యూరియా) ఏవిధంగా వాడాలి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి ఎలా పొందాలి మరియు మార్కెట్లో గిరాకీ ఉన్న వంగడాలను సేద్యం చేసుకోవాలని , క్రిమి సంహారక మందులను తకువ మోతాదులో వాడాలని సూచించారు రైతులకి ఎవరికైనా నూతన సేద్యం చేయడం కొరకు విత్తనాలు కావలసిన వారు హైద్రాబాద్ లోని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కి వచ్చి తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ఏవో , మరియు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం, శాస్త్రవేత్తలు , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైటీసీ శిక్షణలతో

# ఉపాధి అవకాశాలు సాధించాలి

**- నిరుద్యోగ యువతకు సూచనలు**



భద్రాచలం (తెలంగాణ వాణి) నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు జీవితంలో స్థిరపడేందుకు వైటీసీ (వైటీసీ) ద్వారా అందించే శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (ఏపీవో) జనరల్ డేవిడ్ రాజ్ సూచించారు. గ్రామాలను వదిలి బాహ్య ప్రపంచాన్ని చూసే దిశగా ముందడుగు వేసి, వచ్చిన అవకాశాలను వినియోగించుకునేలా శిక్షకులు యువతకు సరైన మార్గనిర్దేశం చేయాలని ఆయన అన్నారు. బుధవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీ కేంద్రంలో నిరుద్యోగ గిరిజన యువతి యువకులతో పాటు శిక్షకులతో సమావేశం నిర్వహించి సర్ సెంటర్ కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న యువత పై చదువులు పూర్తి చేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా, వైటీసీలో అందిస్తున్న వివిధ శిక్షణలను పొందుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు.

ఈ క్రమంలో ఐటీ హెల్ప్ డెస్క్, అటెండెంట్ కోర్స్, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, ఎంబ్రాయిడరీ మిషన్ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్, టైలరింగ్ మిషన్ ఆపరేటర్ వంటి కోర్సులను గుర్తింపు పొందిన సంస్థల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. యువతి యువకులు కనీసం మూడు నెలలపాటు శ్రద్ధగా శిక్షణ పొందితే ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని చెప్పారు. సంబంధిత కంపెనీల శిక్షకులు శిక్షణార్థులకు పూర్తి స్థాయి నైపుణ్యాలను అభివృద్ధి చేసేలా బోధన అందించాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, వైటీసీ సెంటర్ ఇన్‌చార్జ్ శ్రీను, భవిత సేల్స్ సిబ్బంది సమ్మయ్య, మణిదీప్, దీనాకుమారి, అనురాధ, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే గిరిజన యువతి యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎంపీ వంశీకృష్ణ



**ధర్మారం: మే 06 (తెలంగాణ వాణి)** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో గత నెల 29 నుంచి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రకత్యేక పూజాలు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రత్యేకత నిలుస్తుందని ఈ పండుగలు సమాజ ఐక్యతకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ టు అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, నాయకులు కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్, రెడ్డి రాజలింగయ్య గౌడ్, కొత్తపల్లి సర్పంచ్ రాజు నాయక్, వార్డు సభ్యులు బొమ్మగాని సతీష్ గౌడ్,ఏదుల్ల అంజయ్య, దేవి కిషోర్, కంసాని ఎల్లయ్య, తిరుపతి నాయక్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చర్లలో రైతు వేదికలో

# రైతు సంక్షేమ అవగాహన సదస్సు

**- రైతులకు పూర్తి సహకారం అందిస్తాం**

**- పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్**



చర్ల (తెలంగాణ వాణి) ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చర్ల మండల రైతు వేదికలో బుధవారం రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సంక్షేమ అవగాహన సదస్సులో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్ల పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్ మాట్లాడుతూ, పంట రుణాలు, ఎరువులు, పురుగు మందులు, దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక రుణాలు, సీఎస్సీ, ఏఈవో సేవలు, బంగారం మీద రుణాల విషయంలో సహకార సంఘం ద్వారా రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రైతులకు సంబంధించిన ప్రతి అంశంలో తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో నాణ్యతలేని విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు రైతులను మోసం చేయవద్దని సూచించడంతో పాటు, రైతులు కాలానికి అనుగుణంగా పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ ఈఈ తిరుపతిరావు మాట్లాడుతూ, చెరువులలోని మట్టి వ్యవసాయానికి ఎంతో అనుకూలమని తెలిపారు. చెరువుల పూడిక తీసే సమయంలో రైతులు దరఖాస్తు చేసుకుంటే అనుమతులు ఇచ్చి మట్టి తరలింపుకు సహకరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు, చర్ల తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో కే. ఇదయ్య, మేజర్ పంచాయతీ సెక్రటరీ పూజారి, ఏడీ సుధాకర్, రైతు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు రామకృష్ణ, సీఈవో ప్రభు, ఏవో లావణ్య, గన్నవరం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, దేవానగరం సర్పంచ్ పూనెం లక్ష్మి, ఏఈఓ అఫ్రిది తదితరులు పాల్గొన్నారు. రైతు వారోత్సవాలు ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా జరిగిన అక్షర పుట్టినరోజు వేడుకలు.



తల్లాడ (తెలంగాణ వాణి): మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో దివ్యకారుణ్య దేవాలయంలో అక్షర పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాలయ ఉపదేశికులు జోజి, ఆంధ్రప్ప అక్షరాను దీవించి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని అక్షింతలేసి దీవించారు. వారు మాట్లాడుతూ చిన్న పిల్లలు చిన్నతనం నుంచి తల్లిదండ్రులకు విధేయులుగా జీవించి చదువుల పట్ల భయభక్తులతో చదువుకోవాలని వారు సూచించారు. తదనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో అక్షర తల్లిదండ్రులు గోపాలకృష్ణ, రేణుక, అన్నయ్య చరణ్, అక్క అనుశ్రీ, అన్నయ్య అఖిల్ శ్రీ, పిల్లలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ లోధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్.



హుస్నాబాద్ మే 6 (తెలంగాణ వాణి ఆర్ సి) సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడుతున్న సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చిన రైతులు. వెంటనే జిల్లా కలెక్టర్ హైమావతి తో ఫోన్ లో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు ధాన్యం కొనుగోలు లో బారదన్, టార్పాలిన్ సమస్య రాకుండా చూసుకోవాలని, లారీలలో ఎప్పటికప్పుడు వెంట వెంటనే లోడ్ పంపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

తెలంగాణ వాణి



# ఆయిల్ పామ్ సాగుతో బంగారు భవిష్యత్తు

## - డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

వనపర్తి , మే 6, (తెలంగాణ వాణి ప్రతినిధి ): తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో రైతు వారంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రం దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఉద్యాన పంటల సాగు - ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పంపుదల - ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ అత్యధిక వంటనూనె దిగుబడి నిచ్చే పంటలలో ఆయిల్ ఫామ్ ప్రధానమైనదని తెలిపారు.ఆయిల్ ఫామ్ ఎక్కువగా మలేషియా దేశంలో పండిస్తారని మలేషియా దేశం భూమధ్యరేఖకు దగ్గర ఉండడంతో ఆ దేశంలో వాతావరణం ఆయిల్ ఫామ్కు అనుకూలంగా ఉండడంతో ఎక్కువగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని తెలిపారు.వంట నూనెను అత్యధికంగా ఎగుమతి చేసే దేశం మలేషియా అని తెలిపారు.వంట నూనెను అత్యధికంగా దిగుమతి చేసుకునే దేశం భారతదేశం అని తెలిపారు..భారతదేశంలో జనాభా అధికంగా పెరగడంతో ఆయిల్ కొరత ఎక్కువ అవుతుందని అందుకు మనం ఆయిల్ ను ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాం కాబట్టి మన దేశం లోనే ఆయిల్ ఫామ్ సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ఇచ్చి మరి ఆయిల్ ఫామ్ సాగుకు సహకరిస్తుందని అన్నారు.ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు చెట్లు పెట్టటానికి గుంతలు తీయడం, డ్రిప్ సిస్టం, పంట పండినంక రవాణా సౌకర్యం, పంటకు కావాల్సిన ఎరువులు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కోకో, జాజికాయ వంటి ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతులు ఏడాది పొడవునా అధిక, సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు చేసిన మూడు సంవత్సరాల తర్వాత పంట వస్తుందని, గెల కోసిన 24 గంటల్లో ప్రాసెసింగ్ ఫ్యాక్టరీకి తరలించే విధంగా రైతులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఆయిల్ పామ్ సాగుకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రోత్సహిస్తోంది కాబట్టి రైతులు పంట మారుస్తూ మొక్కజొన్న, పత్తి, ఆముదం, కూరగాయలు సాగు చేసి లాభాలు పొందవచ్చని తెలిపారు.సంకిరెడ్డి పల్లె, బీచ్ పల్లి దగ్గర నూతన ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ లను త్వరలో పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.రైతుల అభివృద్ధి కోసం అనేక పథకాల కల్పన చేస్తూ, రైతును రాజును చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో రైతు కమిషన్ నెంబర్ భవాని రెడ్డి, రిటైర్డ్ వ్యవసాయ అధికారి కృపాకర్ రెడ్డి, వనపర్తి జిల్లా హార్టికల్చర్ అధికారి విజయభాస్కర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి శాస్త్రవేత్త, మోజర్ల ఆర్టికల్చర్ ప్రిన్సిపాల్ వీణ జోషి, కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, బాల్ రాజు,సిరివాటి సురేష్ , పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,వనపర్తి జిల్లా రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# యూనియన్లకు అతీతంగా ఐక్యతే మార్గం మల్లయ్య పిలుపు

## - టి జి కే ఎస్ ఆవిర్భావం నేపథ్యంలో జీడికె-2 లో కేంగర్ల మల్లయ్య పర్యటన



**పెద్దపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి)** తెలంగాణ బొగ్గుగని కార్మిక సమాఖ్య (టీజీబీకే ఎస్ ) మే 4న ఆవిర్భవించిన సందర్భంగా, కార్మిక ఉద్యమానికి కొత్త దిశను చూపించే ప్రయత్నాలు వేగవంతమవుతున్నాయి. ఈ నేపథ్యంలో, కేంద్ర కమిటీ వ్యవస్థాపక కన్వీనర్ కేంగర్ల మల్లయ్య, నాయకుడు పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో ఈరోజు జీడీకేజి డీ కే -2 ఇంక్లైన్ కార్మికులను మర్యాదపూర్వకంగా కలిశారు. సంస్థ భవిష్యత్తుపై ఆందోళనఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ, సంస్థ ప్రస్తుత పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో మళ్లీ బి ఐ ఫ్ ఆర్ పరిధిలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాంటి పరిస్థితుల్లో కార్మికుల సంక్షేమం తీవ్రంగా దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

పార్టీలకు అతీతంగా పోరాటమే పరిష్కారంమన సంస్థ మరో వందేళ్లు నిలబడాలంటే, కార్మికులందరూ పార్టీలకు అతీతంగా ఐక్యంగా పోరాటం చేయాలి" అని మల్లయ్య స్పష్టం చేశారు. ఐక్యతే శక్తి అని, విభజనల వల్లే సంస్థ బలహీనపడుతుందని ఆయన తెలిపారు. కార్మికుల నుంచి ఘన స్వాగతంబాయిబాటలో మల్లయ్యను కలిసిన కార్మికులు, యూనియన్లకు అతీతంగా ముందుకు వచ్చి ఆయనకు సాదర స్వాగతం పలికారు. గతంలో ఆయన సాధించిన హక్కులను గుర్తు చేసుకుంటూ, "మీ వల్లే కార్మికుల ఇళ్లకు ఏసీ వంటి సౌకర్యాలు వచ్చాయి, మా కుటుంబాలకు ఎంతో మేలు జరిగింది అని కృతజ్ఞత తెలిపారు. కొత్త హక్కుల కోసం మరోసారి పోరాటంకార్మికులు మాట్లాడుతూ, మీరు గతంలో సాధించిన హక్కులు తప్ప, ఇప్పటివరకు కొత్తగా ఎలాంటి హక్కులు రాలేదు. మళ్లీ మీ నాయకత్వంలో పోరాటం చేస్తేనే మార్పు సాధ్యమవుతుంది అని అభిప్రాయపడ్డారు. ఐక్యంగా ముందుకు కార్మికుల సంకల్పంపార్టీలకు అతీతంగా మీతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని కార్మికులు మనస్ఫూర్తిగా ప్రకటించారు. ఈ సమావేశం కార్మికుల్లో కొత్త ఆశలు రేకెత్తించడంతో పాటు, ఐక్యతతో ముందుకు సాగాలనే సంకల్పాన్ని మరింత బలపరిచింది. ముగింపు:టీజీబీకేఎస్ ఆవిర్భావం కేవలం ఒక సంఘటన కాకుండా, కార్మికుల ఐక్యతకు నాంది కావాలని, భవిష్యత్తులో బలమైన ఉద్యమానికి మార్గదర్శకంగా నిలవాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో సింగరేణి విజయకేతనం

- భూగర్భ రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతి - జాంబియాలో జరిగిన పోటీలలో ప్రతిభ చాటిన సింగరేణి రెస్క్యూ బృందం
- అభినందనలు తెలిపిన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి - కార్మికులు, అధికారుల ప్రశంసల హర్షం
- రెండు దశాబ్దాల తరువాత అంతర్జాతీయ స్థాయిలో సింగరేణికి బహుమతి







**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)** ఇటీవల జాంబియా దేశంలో జరిగిన అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి జట్టు తన ప్రతిభను చాటి భూగర్భ రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించి విజయకేతనం ఎగుర వేసింది. ప్రపంచంలోని పలు దేశాల రెస్క్యూ జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో భారత్ నుంచి కోల్ ఇండియాతో పాటు సింగరేణి, మరికొన్ని కంపెనీలు కూడా పాల్గొన్నాయి. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంతర్జాతీయ రెస్క్యూ పోటీల్లో సింగరేణి మరోమారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటడం విశేషం. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు జాంబియా దేశంలో ఈ పోటీలు జరిగాయి. వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించగా వాటిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను నిర్వాహకులు ప్రకటించారు. భూగర్భ గనులలో ప్రమాదాల సమయంలో రెస్క్యూ బృందం సేవలపై నిర్వహించిన పోటీలో ఫైర్ ఫైటింగ్ కు 20 మార్కులు, రెస్క్యూకు 20 మార్కులు, సాంకేతిక సహాయానికి 10 మార్కులు ఉండగా సింగరేణి జట్టు అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇతర కంపెనీల అన్నిటికన్నా మిన్నగా నిలిచి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.

### - భూగర్భ రెస్క్యూ పోటీ కొనసాగింది

ముందుగా ముపూలిరా పట్టణంలోని మోపాని సెంట్రల్ ట్రైనింగ్ సెంటర్ లో 90 నిమిషాల నిడివి గల టెక్నీషియన్ టెస్టును నిర్వహించగా సింగరేణి నుంచి సాయి కృష్ణ ఈ టెస్ట్ ను 52 నిమిషాల్లో విజయవంతంగా పూర్తి చేశాడు. కార్బన్ డయాక్సైడ్ అబ్జార్బ్ క్యానిస్టర్ లో తలెత్తిన లోపాలను సవరించి తిరిగి దానిని నింపడం వంటి ప్రక్రియను వేగంగా పూర్తి చేశాడు. తర్వాత 700 మీటర్ల లోతులో భూగర్భ గనిలో ప్రమాదం బారిన పడిన ఇద్దరిని వెతకడం, రక్షించడం అనే పోటీ నిర్వహించారు. దీనిని అదే పట్టణంలో ఉన్న వెస్ట్ పోర్టల్ మైన్ లో నిర్వహించారు. దీనికి రెండు గంటల సమయాన్ని కేటాయించినప్పటికీ మన సింగరేణి జట్టు కేవలం 52 నిమిషాల్లో ఈ పోటీని విజయవంతంగా పూర్తి చేసింది. ఈ పోటీలో ముందుగా పంపుకి ఎల్ బెండును పెట్టడం, సబ్ స్టేషన్ లో విద్యుత్తు నిలిపివేయడం, ఇవ్వబడిన మైన్ ప్లాన్ ప్రకారం తప్పిపోయిన ఇద్దరు వ్యక్తుల ఆచూకీని వేగంగా కనుగొనడం చేశారు. ఇందులో ఒక వ్యక్తి ఎల్.హెచ్.డి యంత్రం సమీపంలో స్పృహ లేకుండా పడి ఉండగా అతనికి ఊపిరి అందేలా చేసి రక్షించారు. మరొక వ్యక్తి గాయాలతో పడి ఉండగా అతన్ని పూర్తి రెస్క్యూ పద్ధతిలో 700 మీటర్ల పైన ఉన్న గని ఉపరితలానికి విజయవంతంగా తరలించారు. ఈ మొత్తం పోటీని ఇద్దరు జడ్జీల టీం పరిశీలించింది.

పై విభాగాలలో సింగరేణి యువ రెస్క్యూ జట్టు ఎంతో అప్రమత్తంగా, ఉత్సాహంగా, క్రమశిక్షణతో పాల్గొని ఇచ్చిన సమయం కన్నా తక్కువ వ్యవధిలోనే పూర్తి చేసి అందరి ప్రశంసలు అందుకుంది.

### సింగరేణి యువ రెస్క్యూ టీంకు సింగరేణి సీఎండీ అభినందనలు

అంతర్జాతీయ స్థాయిలో సింగరేణి సంస్థ భూగర్భ గనుల రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతి సాధించడం ఇటీవల కాలంలో ఇదే ప్రథమం. దీనిపై సంస్థ ఛైర్మన్అండ్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తన అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ పోటీల్లో పలు బహుమతులు సాధించిన కోల్ ఇండియాకు చెందిన డబ్ల్యూ.సి.ఎల్ రెస్క్యూ జట్టుకు కూడా ఆయన అభినందనలు తెలిపారు.

ఈ పోటీల్లో భారతదేశం నుండి కోల్ ఇండియా, సింగరేణితో పాటు పలు కంపెనీలు పాల్గొన్నాయి. అలాగే చైనా, కొలంబియా, జాంబియా, కెనడా, ఆస్ట్రేలియా, పోలాండ్ ఇంకా ఇతర దేశాల జట్లు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటాయి.

సింగరేణి రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి సారథ్యంలో రామగుండం మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో సింగరేణి నుంచి ఎంపిక చేసిన జట్టుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. సింగరేణి మైన్స్ రెస్క్యూ జట్టులో జి. ప్రమోద్ కుమార్, బి. నితిన్ కుమార్, ఎన్. భానుప్రసాద్, ఏ. శ్యాం కుమార్, ఆర్. శ్రీకాంత్, సి.హెచ్. సాయి కృష్ణ , ట్రాన్స్ లేటర్ గా జి. రాజేందర్ రెడ్డి ఈ పోటీలలో పాల్గొన్నారు. కాగా దేశంలోనే తొలిసారిగా ఈ పోటీలకు ఫస్ట్ ఎయిడ్ విభాగానికి న్యాయ నిర్ణేతగా వ్యవహరించడం కోసం సింగరేణి సంస్థలో పని చేస్తున్న డాక్టర్ రాజేశ్వర్ ను అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ నిర్వాహకులు ఆహ్వానించారు. డాక్టర్ రాజేశ్వర్ ఈ అంతర్జాతీయ పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. సింగరేణి రెస్క్యూ జట్టు అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు సాధించటంపై సింగరేణి ఉద్యోగులు, అధికారులు వివిధ మాధ్యమాలలో తమ అభినందనలు తెలుపుతున్నారు.

# వడ్లు కోనుగోలు చేయాలని రైతుల ధర్నా

## - మద్దత్తు తెలిపిన హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు



**హుస్నాబాద్ మే 6 (తెలంగాణ వాణి ఆర్ సి)** హుస్నాబాద్ పట్టణంలోని అరెపల్లె వడ్ల కోనుగోలు కేంద్రం వద్ద నెల రోజుల నుంచి వడ్లు పోసి ఎండలో నిరీక్షిస్తున్నామని ఆవేదనతో అరెపల్లె రైతులు బుడగ జంగాల కాలనీ ప్రధాన రహదారిపై గంట సేపు బైఠాయించి, ధర్నా నిర్వహించారు. రైతులకు మద్దతుగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి రైతుల ధర్నాకు మద్ధతు తెలిపి, ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి ధర్నా దగ్గరకు వచ్చి, సమస్యల పరిష్కారానికి తహశీల్దార్ తో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఫోన్ ద్వారా మాట్లిండించగా, తహశీల్దార్ సానుకూలంగా స్పందించి, 2, 3 రోజుల్లో వడ్లు కోనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు, బీజేపీ నాయకులు ధర్నానువిరమించుకున్నారు. గంటపాటు బైపాస్ రోడ్డులో వాహనాలునిలిచిపోయాయి. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ వడ్లు కోనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వడ్లు కోనుగోలు ప్రక్రియలో జాప్యం చేస్తుందని, రైతులను అరిగోస పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాలు, తరగు పేరుతో 5 నుంచి ఆరు కిలోల తరగు తీస్తూ రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని అన్నారు . ఎలాంటి ఆంక్షలు లేకుండా వడ్లు కోనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. అధికారులు మాత్రం కోత పెట్టడం ఏమటని ప్రశ్నించారు. రైతులు 20 రోజులుగా వడ్లు అరబోస్తున్నారని మ్యాచర్ వచ్చిన ఎందుకు బారదాన్ ఇవ్వడం లేదని అధికారుల ను ప్రశ్నించారు. మంత్రి పోన్నం ప్రభాకర్ నియోజక వర్గం లో రైతుల పరిస్థితి ఇంత ఘోరంగా ఉంటే రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమౌతుందన్నారు. అరెపల్లె కేంద్రంలో 3 లారీలు పెట్టి త్వరితగతిన కోనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2,3 రోజుల్లో వడ్లు కోనుగోలు చేయకపోతే పెద్దయెత్తున రైతులతో మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ హుస్నాబాద్ పట్టణ కోశాధికారి బుర్ర రాజు, నాయకులు దొంతరబోయిన సాంబరాజు, మల్లెత్తుల మహేష్, రైతులు మ్యాకాల బాలయ్య, కాశవేని వీరయ్య, సావుల మల్లేశం, గోర్ల రాజు, కళ్లూరి కనుకయ్య, సావుల కనుకయ్య, పచ్చిమట్ల సత్యం, తోట్ల మహేందర్, శ్రీకాంత్, పోతరవేని మల్లేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల కలెక్టరేట్‌కు నోటీసులు

- సమాచార కమీషన్ ముందు హాజరు కావాలని ఆదేశాలు
- ఒకే రోజు ఐదు కేసులపై విచారణ
- స.హ. చట్టాన్ని ఉల్లంఘించిన జిల్లా కలెక్టరేట్ అధికారులు




జగిత్యాల/ బుగ్గారం (తెలంగాణ వాణి విలేకరి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్ర నివాసి చుక్క గంగారెడ్డి ఇచ్చిన సమాచారం ప్రకారం సామాజిక, సమాచార హక్కు చట్టం సీనియర్ కార్యకర్త చుక్క గంగారెడ్డి అప్పీల్ ల మేరకు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా సమాచార అధికారికి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ నుండి నోటీసులు జారీ అయ్యాయి. ఈ నెల 7న ( గురువారం ) హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ముందు దరఖాస్తుదారునికి ఇవ్వాల్సిన సమాచార ప్రతులతో సహా హాజరు కావాలని ఆ నోటీసులలో ఆదేశించారు. ఒకే రోజు ఐదు కేసులలో ఈ విచారణ జరుగనుంది.ప్రజలకు వజ్రాయుధం అయిన సమాచార హక్కు చట్టం -2005 ను అమలు పరచడంలో ఏకంగా జిల్లా కలెక్టరేట్ అధికారులే విఫలమై చట్టాలను ఉల్లంఘిస్తే ఇక జిల్లాలోని మిగతా కార్యాలయాలలో వ్యవస్థ ఎలా ఉంటుందో చెప్పకనే చెబుతోంది. ప్రజలు ఆలోచించినటువంటి విషయం. దీన్నిబట్టి ఎటువైపు వెళుతుందోసమాజం లో ప్రజల సమూహం ఆలోచించే సమాచారసందేశం.

# తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా జువ్వాడి నర్సింగరావు

## - శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్



కోరుట్ల (తెలంగాణ వాణి)తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ శాఖ కార్పొ రేషన్ చైర్మన్ గా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు బుధవారం ఎన్నికయ్యా రు.కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మెట్ పల్లి పట్టణ జువ్వాడి భవన్ లో నర్సింగ రావు ను మర్యాదపూర్వ కంగా కలిసి ఘనంగా సన్మా నించితినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు తిరుమల గంగాధర్, మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్,శంకర్,జమున, అక్షయ్ తదితరులు బోకె అందించి స్వీట్లు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు.ఇదే విధంగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,కార్యక ర్తలు,అభిమానులు శుభాకాం క్షలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు
# ఓఆర్ఎస్ ప్యాకెట్లు కాటన్ టవల్స్ పంపిణీ



**కోరుట్ల (తెలంగాణ వాణి)** వేసవి తీవ్రత దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను వడ దెబ్బ తగల కుండా ఉండటానికి నెత్తికి కాటన్ టవాల్స్ కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పంపిణీ చేశారు. కోరుట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్,కమిషనర్ శ్రీనివాస రావు వేసవి తీవ్రతను దృష్టి లో ఉంచుకొని పారిశుద్ధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఎండ దెబ్బ తగలకుండా ఉండటానికి నెత్తికి ఎండ తగలకుండా ఉండేందుకు కాటన్ టవాల్స్ అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంతా గంగాధర్, కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున పారిశుద్ధ్య కార్మికులు వాటర్ సప్లై ఎలక్ట్రికల్ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ విధులను నిర్వహించాలని సూచించారు. అలాగే వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లకు గోపా ఘన సన్మానం



కోరుట్ల (తెలంగాణ వాణి) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లను ఘన సన్మా నించారు. ఈ సందర్భంగా గోపా అధ్యక్షులు దుర్గ రవీందర్ మాట్లాడుతూ గౌడ్లు అన్ని రంగాలలో ఆర్థికంగా రాజకీయంగా,ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య గౌడ్,కోశాధికారి గుర్రం సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు సత్తయ్య గౌడ్, తిరుమల సదాశివ గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ గొల్లపల్లి రాజు గౌడ్, కోరుట్ల గోపా అధ్యక్షులు గాడి పల్లి ఆంజనేయులు గౌడ్, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సింగం మహేష్ గౌడ్,సాయి కృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్,రాజ వర్ధన్ గౌడ్,గంగాధర్ గౌడ్, గంగాధరి రవి గౌడ్ తదితరు లు పాల్గొన్నారు.

## కేంద్రానిది వివక్ష.. బీఆర్ఎస్‌ది విద్వేషం
### - మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు



**హుస్నాబాద్ (తెలంగాణ వాణి ప్రత్యేక ప్రతినిధి)** తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, అటు బీఆర్ఎస్ నాయకులు తమ ఉనికి కోసం అసభ్యకర రాజకీయాలకు పాల్పడుతున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం హుస్నాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రిగా ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలుకుతామని, అయితే గత పదేళ్లుగా రాష్ట్రానికి కేంద్రం చేసిన మేలు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ కేంద్రంతో సంబంధాలు తెంచుకున్నా, తాము మాత్రం ఫెడరల్ స్ఫూర్తితో నిధుల కోసం వినతులు ఇస్తున్నా కేంద్రం వివక్ష చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీకి నిధులిస్తే తమకు అభ్యంతరం లేదని, కానీ తెలంగాణకు ఇవ్వాల్సిన వాటా ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు అమరవీరులను అవమానించేలా ఉన్నాయని మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన తెలంగాణను పాకిస్తాన్ విభజనతో పోల్చడం బీజేపీ అక్కసును తెలియజేస్తుందన్నారు. కాకినాడ తీర్మానంలో 'ఒక ఓటు - రెండు రాష్ట్రాలు' అన్న మాటపై బీజేపీ నిలబడి ఉంటే బలిదానాలు జరిగేవి కావని, తెలంగాణకు ద్రోహం చేసింది బీజేపీయేనని స్పష్టం చేశారు. ఇక రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిత్వ పతనానికి నిదర్శనమని, కేటీఆర్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరుస ఓటములతో నైరాశ్యంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, తమ ఉనికి చాటుకోవడానికే వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు.?రైతు సంక్షేమం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని, గతంలో రైతులపై లాఠీఛార్జ్ చేయించి బేడీలు వేసిన చరిత్ర వారిదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 21 వేల కోట్ల రుణమాఫీని ఏకకాలంలో పూర్తి చేసి రైతు పక్షపాతిగా నిలిచిందని, ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం, విద్యుత్ అవినీతిపై విచారణ జరుగుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటై ప్రభుత్వంపై ఎదురుదాడి చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకే కేంద్రం విచారణ సంస్థలను ఉసిగొల్పడం లేదని, బీజేపీ-బీఆర్ఎస్ కలిసి ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు.

## పేదల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే
# ప్రజా ప్రభుత్వ ఉద్దేశం

**- ప్రజల అర్జీలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తున్నాం. - గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యం**

**- ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు. - రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క.**

**ఏటూరునాగారం (తెలంగాణ వాణి):** పేదల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రధాన ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,ప్రజల అర్జీలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే ముఖ్య ఉద్దేశంతో,ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలోని ఆశ్రమ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజా దర్బార్ దరఖాస్తు ఫామ్ ను రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు,ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి ఆవిష్కరించి,కొండాయి,దొడ్ల,మల్యాల,దొడ్ల కొత్తూరు,గోవిందరాజుల కాలనీ గ్రామాల ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో చిన్నబోయినపల్లి,శివాపూర్, షాపల్లి గ్రామాల ప్రజల నుంచి మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు,ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోలతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో వినూత్నంగా గ్రామాలలో ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వడివడిగా గ్రామాలలోని ప్రజల సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించుకుంటూ జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు.ప్రజా దర్బార్ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునే ఫిర్యాదు దారుల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు ఫారాన్ని రూపొందించడం జరిగిందని అందులో అర్జీదారులు తమ సమస్యలను తెలియజేయవచ్చని అన్నారు. కొండాయి గ్రామంలో అర్హులైన 115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జంపన్న వాగు ప్రవాహం ఒడ్డున ఎట్టి పరిస్థితుల్లో ఇండ్లను నిర్మించుకోకుండా సురక్షిత ప్రాంతాలలో శాశ్వత ప్రతిపాదికన ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుదీరిన అనంతరం గ్రామాలలోని సమస్యలను పరిష్కరించడం కోసం నిధులు కేటాయిస్తున్నామని,గ్రామసభల ఆమోదం ద్వారానే ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులకు నిధులను వెచ్చించాలని అన్నారు. ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో అనేకమంది ఫిర్యాదుదారులు ఎక్కువ సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నూతన పెన్షన్ల మంజూరు, అటవీ భూముల సమస్యలు గూర్చి అర్జీలు సమర్పిస్తున్నారని వాటన్నిటిని ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి అర్హులైన జాబితా సిద్ధం చేస్తున్నామని, రెండవ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ మాసంలో నూతన పెన్షన్లను అందించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుందని స్పష్టం చేశారు. అటవీ భూముల పలు సమస్యలు తలెత్తుతున్న తరుణంలో త్వరలోనే అటవీశాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సమస్యలను పరిష్కరించే విధంగా విధివిధానాలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని రాష్ట్రంలోనే అధిక అటవీ విస్తీర్ణంలో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ప్రథమ స్థానంలో రావడం గర్వకారణంగా ఉందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను అధికారులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భాల్లో జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి



చేస్తానని పేర్కొన్నారు.జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన నేరుగా తమకు తెలియజేయవచ్చని సూచించారు. అధికారులు సమన్వయంతో శక్తి వంచనతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. ప్రతి గ్రామానికి ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా అందించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి 589/600 అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన ఏటూరునాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కోరం కున్నత్ కృష్ణ అనే విద్యార్థిని మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు,ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోలతో కలిసి శాలువతో సత్కరించి అభినందించారు.

## అట్టహాసంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం
### - పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్: గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



**కర్చల్ (తెలంగాణ వాణి ప్రతినిధి)** రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కల సాకారం చేయడం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య స్పష్టం చేశారు. బుధవారం మండల పరిధిలోని కర్చల్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. లబ్ధిదారులు కప్పలి నాగమణి-శివయ్య దంపతుల నూతన గృహానికి అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి గూడు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధతకు ఈ ఇళ్లే నిదర్శనమన్నారు. అనంతరం నూతన గృహప్రవేశం చేసిన నాగమణి-శివయ్య దంపతులు అంజయ్యను మరియు ఇతర నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.?ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణిరాజ్, మాజీ యువత అధ్యక్షులు అవుసలి ప్రభాకర్, మండల సీనియర్ నాయకులు నజీర్ పటేల్, సతీష్ కుమార్, రవి పటేల్, శ్రీనివాస్ పటేల్, బాబుకుమార్, ఉమర్ ఖాన్, బాబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్, బ్యాంకింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ
### - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల** తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ రీజనల్ సెంటర్లో టెక్నికల్ కోర్సులు, బ్యాంకింగ్ నందు ఉచిత శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. డిగ్రీ-బీటెక్ అభ్యర్థులకు ఈ నెల 8న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఓరియెంటషన్ కు హాజరు కావాలని సూచించారు. అర్హత,ఆసక్తి ఉన్న అభ్యర్థులకు 11 వ తేదీ నుంచి బ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు 9573420718, 7075522671 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

## ప్రీ స్కూల్ సంసిద్ధత కార్యక్రమం



**కనిగిరి:** ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ సంసిద్ధత కార్యక్రమం బుధవారం కనిగిరి మండలం నారపురెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతి తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ 3 నుంచి 6సం. పిల్లలను అంగన్వాడీ కేంద్రం వాతావరణానికి అలవాటు చేసే ఒక కీలకమైన పునాది దశ అన్నారు. పిల్లల్లో సామాజిక, భావోద్వేగ, శారీరక, అభిజ్ఞా నైపుణ్యాలను ఆట పాటలతో అభివృద్ధి చేసి, వారు పాఠశాల విద్యను ఆత్మవిశ్వాసంతో ప్రారంభించేలా చేస్తుందని తెలిపారు. ప్రీ స్కూల్ ముఖ్య ఉద్దేశాలు, ప్రయోజనాలను వివరించారు. కేంద్రములో పిల్లలు కథలు, చిత్రలేఖనం, ఆట పాటలతో ప్రీస్కూల్ కృత్యాలను తల్లులకు చేసి చూపించారు. ఈ కార్యక్రమము పిల్లల సమగ్ర వికాసానికి, విద్యపై ఆసక్తిని పెంపొందించడానికి సహాయపడుతుందని, 3 నుంచి 6 సంవత్సరం పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపాలన్నారు. కొత్తగా 4వ సంవత్సరం వచ్చిన పిల్లలను అక్షరాభ్యాసం చేయించి స్కూల్లో చేయించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎం రమణమ్మ, గ్రామంలోని తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు దుకాణాల యజమానులు, స్వర్ణకారులకు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహణ
### - జిల్లా ఎస్పీ డి.జానకి,




**మహబూబ్‌నగర్** పట్టణంలోని విరాట్ విశ్వకర్మ సహకార సంఘం కార్యాలయం నందు బులియన్ మార్కెట్ మరియు స్వర్ణకారులు సంఘం సభ్యులతో కలిసి బంగారు దుకాణాల యజమానులు మరియు స్వర్ణకారులకు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డి.జానకి, నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, బంగారు దుకాణాలు మరియు స్వర్ణకారుల భద్రత కోసం పటిష్టమైన ఏర్పాట్లు అత్యవసరమని తెలిపారు. ప్రతి షాప్‌లో నాణ్యమైన సీసీ కెమెరాలు, నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. కెమెరాల ఫుటేజ్‌ను నిర్దిష్ట కాలం వరకు భద్రపరచడం, షాప్ ఎంట్రీ-ఎగ్జిట్ పాయింట్లు స్పష్టంగా కవరయ్యేలా ఏర్పాటు చేయడం కీలకమని పేర్కొన్నారు. అదేవిధంగా అలారం సిస్టమ్స్, సురక్షిత లాకర్లు వంటి భద్రతా ఏర్పాట్లతో పాటు మొబైల్ అలర్ట్ సిస్టమ్స్, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా సాంకేతికతలను కూడా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే జిల్లా పోలీస్ అధికారులకు బంగారు షాపులు ఉన్న ప్రాంతాలలో గస్తీని మరింత బలోపేతం చేయాలని, నిరంతరం మొబైల్ పార్టీలు తిరుగుతూ పర్యవేక్షణ నిర్వహించాలని ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆన్‌లైన్ యాత్ర/టికెట్ బుకింగ్ మోసాలు, ఫేక్ కాల్స్ మరియు మెసేజెస్ ద్వారా డబ్బులు మోసగించే ఘటనలు పెరుగుతున్నాయని చెప్పారు. తెలియని లింకులు క్లిక్ చేయకుండా, అనుమానాస్పద కాల్స్‌కు స్పందించకుండా, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. రోడ్డు భద్రత కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, స్వీయ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. "ప్రజా భద్రతే మా ధ్యేయం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పోలీసులతో సమన్వయం కలిగి పనిచేయాలని ఎస్పీ కోరారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు
# ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలి



**హుస్నాబాద్** సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో మే 10.న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు బిందెవరపల్లి మండల జనసమీకరణ సన్నాహక సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మండల ఇంచార్జి ఖమ్మం వేంకటేశం హాజరై సభ జనసమీకరణకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి, సర్పంచ్ మాచర్ల కుమారస్వామి గౌడ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య,గండు సారయ్య, అంబీర్ కవిత, గుండెల్లి సదానందం,దొంగల వేణు, బొజ్జపురి పృథ్వీరాజ్, ఉప సర్పంచ్ శనిగరపు ఐలయ్య,వార్డు సభ్యులు బొల్లంపల్లి శ్యామ్, పయ్యావుల రాజు, కంకర సదానందం,లక్కిరెడ్డి మల్లారెడ్డి, ములుగు సంపత్ రఘు, ప్రదీప్ రెడ్డి, కాలేరు వికాస్, సింగల్ రాజేందర్, బైకానీ అఖిల్, కాలేరు వికాస్, సాయి వంశీ, హాజరయ్యారు

తెలంగాణ వాణి


## పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

- కమర్షియల్ గ్యాస్ ధరలను తగ్గించాలి
- గృహిణిలకి ఉచితంగా ఇస్తున్న గ్యాస్ లను 5 కి పెంచాలి
- పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి
- సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్



**నరసరావుపేట** :నరసరావుపేట పట్టణంలోని ఏంజెల్ టాకీస్ దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో పెంచినటువంటి కమర్షియల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి ప్రజల పైన మరిన్ని బారాల మోపుతున్నాయని, విపరీతంగా గ్యాస్ పెంచుతున్నారని, బడా పారిశ్రామిక వేత్తలకులకి రాయితీలు ఇస్తూ, పేద ప్రజలను మధ్యతరగతి ప్రజలను దూసుకు తింటున్నారని రాంబాబు అన్నారు. కమ్యూనిస్టు పార్టీ చేసే పోరాటాలకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాడు రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ నాయకులు సిహెచ్ నాగేశ్వరావు, సూర్యా, భాస్కర్, సూరి, చందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం మహోత్సవం



**పోరుమామిళ్ల** కలసపాడు మండలంలోని కొత్తకోట సింగిల్ విండో అధ్యక్షుడిగా కల్లూరు దుగ్గి రెడ్డి సొసైటీ ఆఫీసులో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కలసపాడు మండలంలో ని కొత్తకోట సొసైటీ బ్యాంకు చైర్మన్గా సొసైటీ సీఈవో కొండా నారాయణరెడ్డి అధ్యక్షతన ప్రమాణస్వీకారం అట్టహాసంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కల్లూరు దుగ్గి రెడ్డిమాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మండలంలో బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు ఇబ్బంది వచ్చిన దగ్గరుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు అదేవిధంగా నన్ను ఈ స్థాయిలో నిలబెట్టడానికి కారకులైనటువంటి బద్వేల్ యువనాయకులు చెరుకూరి రవి కుమార్ నాయుడు , అలాగే నా మిత్రుడు చంద్రగిరిప్రహల్లాద రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ మర్చిపోను అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెనరాయుడు నడిపి వెంకటసుబ్బయ్య చిన్న వెంకటసుబ్బయ్య జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పామూరి బాల్రెడ్డి, కలసపాడు మాజీ సర్పంచ్ మల్లిపెద్ది రాజా, మాజీ ఎంపిటిసి కడియం రామసుబ్బయ్య, తెల్లపాడు మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బక్కిరెడ్డి కొండారెడ్డి, నాగేశ్వరరావు, సీనియర్ నాయకుడు గాజులపల్లె వెంకటరెడ్డి, లక్కాకుల రామ్మోహన్, పొట్టి పల్లి రమేష్, నాగేంద్ర కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముట్టే చెన్నయ్య, పుల్లారెడ్డి పల్లె కృష్ణారెడ్డి, కొండపేట ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, సిద్ధమూర్తి పల్లె మారం రెడ్డి సిద్ధారెడ్డి,కలసపాడు జిలాని,రాజుపాలెం శేఖర్ ,సొసైటీ మెంబర్ బత్తుల భద్రయ్య,కలసపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 11 వరకు గుంతకల్ బోధన్ ప్యాసింజర్ రైలు రద్దు



**తుగ్గలి:** ఈనెల 6 నుండి 11వ తేదీ వరకు గుంతకల్ బోధన్ ప్యాసింజర్ రైలును (57411) తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలియజేశారు. 12వ తేదీ నుండి ఈ ప్యాసింజర్ రైలు యధావిధిగా కొనసాగుతుందని రైల్వే అధికారులు తెలియజేశారు. ప్రయాణికులందరూ ఈ విషయాన్ని గమనించాలని రైల్వే అధికారులు తెలియజేశారు.రైల్వే అధికారులు ప్రయాణికులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా మే 6వ తేదీ బుధవారం రోజున ప్యాసింజర్ రైలును రద్దు చేయడంతో రైల్వే టికెట్ తీసుకున్న ప్రయాణికులు రైల్వే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసేదేమిాలేక ప్రయాణికులు అందరూ రైల్వే స్టేషన్ నుండి తిరుగు ముఖం పట్టారు. ఇకనుండి అయినా రైల్వే అధికారులు ప్యాసింజర్ రైళ్ల రద్దు సమాచారాన్ని ముందుగా తెలియజేయాలని ప్రయాణికులు కోరారు.

## మన పోలీస్-మన ఊరు కార్యక్రమంలో భాగంగా కోహెడ గ్రామాన్ని సందర్శించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్



**కోహెడ** సిద్దిపేట జిల్లా ప్రజలు మరియు పోలీసుల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, స్నేహపూర్వక వాతావరణంలో సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా చేపట్టిన మన పోలీస్–మన ఊరు కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్రష్మీ పెరుమాల్ కోహెడ గ్రామాన్ని సందర్శించారు.గ్రామానికి విచ్చేసిన సీపీ కి గ్రామ మహిళలు కోలాటాలతో, కళాకారులు సంప్రదాయ డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా సీపీ పలు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా కోహెడ పోలీస్ స్టేషన్లో 30 సీసీటీవీ కెమెరాలు మరియు సెంట్రల్ మైక్ సిస్టమ్ను సీపీ ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. తర్వాత స్థానిక పోలీసుల సహకారంతో ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన రన్నింగ్ ట్రాక్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిబంధనలు పాటించడం మరియు మాదకద్రవ్యాల వ్యతిరేకత అంశాలపై నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలించారు. కోహెడ లక్ష్మీ గార్డెన్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి వృద్ధులకు చేతికర్రలను పంపిణీ చేశారు.గ్రామస్థులకు హెల్మెట్లను పంపిణీ చేయగా, యువత క్రీడల్లో రాణించేందుకు 30 మంది గ్రామ పెద్దలకు వాలీబాల్ కిట్లను అందజేశారు. పోలీస్ బృందం మరియు కోహెడ గ్రామ యువత మధ్య స్నేహపూర్వక వాలీబాల్ మ్యాచ్ నిర్వహించబడింది.ఒగ్గు కళాకారులు ట్రాఫిక్ నిబంధనలను కథారూపంలో వివరించగా, పోలీస్ కళాబృందం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను పాటల ద్వారా తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.సీపీ ప్రసంగం ముఖ్యాంశాలు:ఈ సందర్భంగా సీపీ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.ఏప్రిల్ 1న ప్రారంభమైన మన పోలీస్–మన ఊరు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. గత వారం అకునూర్ గ్రామాన్ని సందర్శించాము, కోహెడ గ్రామాన్ని సందర్శించడం ఆనందంగా ఉంది. పోలీసులు బయట వ్యక్తులు కాదు, మన పోలీస్' అనే భావన ప్రజల్లో కలగాలి.

గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. వృద్ధుల నిర్లక్ష్యం, డ్రగ్స్ వినియోగం, మద్యం అలవాటు వంటి సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని పేర్కొంటూ, గ్రామస్థులతో కలిసి వాటికి పరిష్కారం కనుగొంటామని తెలిపారు.ఒగ్గు కథలు, పాటలు, వీడియోల ద్వారా ట్రాఫిక్ నియమాలు మరియు మద్యం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు వస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, సమాజంలో మంచి విలువలను పెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.గ్రామ పెద్దలు యువతను సరైన దారిలో నడిపించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలి, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎ.ఆర్. సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసీపీ సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీను, కోహెడ ఎస్ఐ అభిలాష్, పోలీస్ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ బందెల సుజాత, తీగలకుంటపల్లి సర్పంచ్ స్వర్ణలత గ్రామస్థులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే యువతలో క్రమశిక్షణ

- సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి
- కోదాడలో ఘనంగా ముగిసిన కత్రం కబడ్డీ లీగ్ - నియోజకవర్గస్థాయి పోటీలు విజేతగా నిలిచిన మునగాల హంటర్స్ జట్టు




సమాజంలో మత్తు పదార్థాలు, బెట్టింగ్ వంటి దురలవాట్లు పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో క్రీడలతోనే యువతలో క్రమశిక్షణ అలవడుతుందని సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కోదాడ కేంద్రంగా కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వారు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన కత్రం కబడ్డీ లీగ్ సీజన్ - 1 కోదాడ నియోజకవర్గస్థాయి పోటీలు మంగళవారం రాత్రి కోదాడలోని బాయ్స్ హై స్కూల్ మైదానంలో ఘనంగా ముగిశాయి. ప్రో కబడ్డీ స్థాయిలో ఫ్లడ్ లైట్స్ వెలుగులో మ్యాట్ పై నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం 12 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్లో అనంతగిరి హాట్స్ మునగాల హంటర్ జట్లు తలబడగా మునగాల మండల జట్టు విజేతగా నిలిచింది.

విజేతకు రూ.75 వేల నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందించారు. రన్నర్ గా నిలిచిన అనంతగిరి మండల జట్టుకు రూ.60 వేల రూపాయల అందించారు. తృతీయ స్థానంలో నిలిచిన కోదాడ మండల జట్టుకు రూ.40 వేలు, నాలుగో స్థానంలో నిలిచిన మోతే మండల జట్టుకు రూ.20వేలు నగదు బహుమతి టోపీలు అందించారు. పోటీల అనంతరం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ యువతను డ్రగ్స్ బెట్టింగ్ వంటి వ్యసనాల నుంచి కాపాడే లక్ష్యంతో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. క్రీడలతోనే యువతలో క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. మన మట్టి క్రీడ అయినా కబడ్డీని ప్రోత్సహించాలనే లక్ష్యంతో కత్రం కబడ్డీ లీగ్ పోటీలను ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నతంగా ఎదిగిన శ్రీకాంత్ రెడ్డి తన ప్రాంతంలో విద్య, వైద్య, క్రీడా రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కోదాడలో ప్రో కబడ్డీ స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నామా నరసింహారావు, కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మేనేపల్లి శ్రీనివాసరావు, కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్, డాక్టర్ సురేష్, డాక్టర్ పార్థసారథి, డాక్టర్ పృద్వి, డాక్టర్ రసజ్ఞ రెడ్డి, కోదాడ పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు కత్రం సీతారాంరెడ్డి, కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రో కబడ్డీ వ్యా ఖ్యాత బండారు మాధవి, కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీ నివాస్ రెడ్డి, కత్రం చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు అందించాలి

**పాడేరు** :అల్లూరి జిల్లాలో గ్యాస్ వినియోగదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రజలను ఆకలితో పస్తులుంచొద్దని అమర్ పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో చమురు నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు గ్యాస్ దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర చమురు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ సుజాత శర్మ మాటల్లో మార్చి నుండి దేశం ఎల్ పి జి ఉత్పత్తులు 30 శాతం ఉన్నాయని దేశంలో చమురు కొరత లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదని,రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఎల్ పి జి గ్యాస్ కు ఇబ్బంది లేదని కొరత లేదు అని చెప్తూనే ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రోజున్నర లో గ్యాస్ సిలెండర్ డెలివరీ ఇవ్వాలని అంటారు.పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజలు భయాందోళన చెందవద్దు తప్పుడు ప్రచారాలు వినవొద్దు అని చెప్తారు.రోజుకు 2లక్షలకు పైబడి డెలివరీలు అవుతున్నాయని అంటారు.ఇలాంటి మాటలు ప్రజలను మబ్బిపెట్టడమే తప్ప మరొకటి కాదని అన్నారు. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలని ఓ టి పి పద్ధతిని తీసుకురావటం జరిగిందని ఈ కే వై సి తప్పని సరి చేయటం తో ప్రజలు ఓ టి ఫి లు రాక సాంకేతిక లోపాలు మరియు ఇబ్బందులు తో ప్రజలు,చిన్నారి పిల్లలు ఆకలి తో పస్తులుంటున్నారని మండిపడ్డారు.బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలంటే నిఘావర్గాలతో వెంటపెట్టుకొని అటువంటి చర్యలకు పాల్పడేవారిని గుర్తించి చర్యలు తీసుకోవాలేతప్ప ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని మండిపడ్డారు. పట్టణ ప్రాంతంలో 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు రిఫిల్ కు అవకాశం తప్ప మధ్యలో గ్యాస్ అయిపోతే బుకింగ్ అవ్వదని ఆదేశాలు ఇవ్వటం సరైన పద్ధతి కాదని అన్నారు.ఒక్కొక కుటుంబం లో 6,7 గురు ఉండేవారు ఉంటారు,అలానే తమ ఇళ్లకు చుట్టలు వస్తారు అందులోని ప్రస్తుతం వేసవి సెలవులు తమ సొంత గ్రామాలకు వెళ్తుంటారు.అలాంటప్పుడు తక్కువ రోజులకే గ్యాస్ అయిపోతుంది. అలాంటి తరుణంలో గ్యాస్ ఇవ్వకపోతే మరి ఆకలి తో ఉండటం తప్ప మరొక మార్గం లేదు.కాబట్టి ఇలాంటి నిర్ణయం ప్రజలను ఇబ్బంది పెట్టడం అవుతుందని అన్నారు.కాల్ సెంటర్ కి కాల్ చేస్తే 4 గంటలు తర్వాత చేయండి అని రోజులు తరబడి కాలం వెళ్ళబుచుతున్నారు తప్ప సమస్య పరిష్కారం అవ్వటం లేదు.బుకింగ్ 45 రోజులు అయిన తరువాత మెసేజ్ రావటానికి మరో 20 నుండి 25 రోజులు పడుతుందని ఇలాంటి తరుణం లో ప్రజలు గ్యాస్ లేక తమతో పాటు వారి పిల్లలను ఆకలికి పస్తులుంటున్నారని అన్నారు. ప్రధానంగా పాడేరు పట్టణంలో అయితే ఈ నెలలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఉన్నందున సుదీర్ఘ ప్రాంతాల నుంచి ఒక్కొక్క కుటుంబం లో తమ కుటుంబీకులు పదుల సంఖ్యలో పాడేరు చేరుకుంటారు.

ఇలాంటి తరుణంలో గ్యాస్ దొరకక పాడేరు పట్టణ ప్రజలు తీవ్ర అవస్థలు గురవుతూ పాడేరు అమ్మవారి జాతరకు చుట్టాలని రావద్దు అని చెప్పలేక రమ్మని చెప్పే ధైర్యం చేయ లేక అయోమయంలో ఉన్నటువంటి పరిస్థితి నెలకొన్నది. జిల్లాస్థాయి అధికారులు సాంకేతిక లోపాలని కొంచెం సవరించాలని ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు మాన్యువల్ పద్ధతిలో తక్షణమే గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు ఆలస్యం చేయకుండా అందించాలని డిమాండ్ చేశారు. స్పందించి వెంటనే సమస్య పరిష్కారం చేయకపోతే కచ్చితంగా గ్యాస్ సిలిండర్లతో ప్రజల్ని కలుపుకొని ఐటీడీఏ వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాల్సిన అవసరం వస్తుందని హెచ్చరించారు.

# 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' మూవీ రివ్యూ!



ప్రదీప్ రంగనాథన్ కి యూత్ లో మంచి క్రేజ్ ఉంది. ఆయన ఎంచుకునే కథలు .. పాత్రలే అందుకు కారణమని చెప్పాలి. ఇంతకుముందు ఆయన చేసిన సినిమాలు 100 కోట్ల మార్కును టచ్ చేయడంతో, సహజంగానే ఆయన తదుపరి సినిమాల పట్ల ప్రేక్షకులకు అంచనాలు పెరిగిపోతూ వచ్చాయి. అలా ఆయన చేసిన సినిమానే 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'(రా×ఖ) ఏప్రిల్ 10వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, ఈ రోజు (మే 6వ తేదీ) నుంచి 'అమెజాన్ ప్రైమ్' లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ కథ 2040లో మొదలవుతుంది. యువత ఎప్పుడూ ప్రేమ వెనుక పరుగులు తీస్తూనే ఉంటుంది. అలాంటి యువత బలహీనతను ఆసరాగా చేసుకుని, సూర్య (ఎస్ జె సూర్య) లవ్ ఇన్సూరెన్స్ కంపెనీని నెలకొల్పుతాడు. యువతీ యువకులకు తన యాప్ ద్వారా ప్రేమించుకుని .. పెళ్లి చేసుకునే ఒక అవకాశాన్ని కల్పిస్తాడు. ఆ యాప్ ను సబ్ స్క్రైబ్ చేసుకుని, తమకి కావలసిన జోడీని సెట్ చేసుకోవచ్చు. పెళ్లి చేసుకోవాలంటే 'లవ్ స్కోర్' ఎక్కువగా ఉండాలి. అది లేకపోతే బ్రేకప్ చెప్పుకోవచ్చు. అలాంటి ఒక యాప్ ను 'దీమా' (కృతి శెట్టి) సబ్ స్క్రైబ్ చేసుకుంటుంది. తనకి తగిన జోడీ కోసం ఆమె సెర్చ్ చేస్తూ ఉంటుంది. అనుకోకుండా ఆమెను చూసిన వాసు ( ప్రదీప్ రంగనాథన్) మనసు పారేసుకుంటాడు. 'దీమా'కి చేరువ కావాలంటే తాను ఫోన్ వాడాలి .. సబ్ స్క్రైబర్ కావాలి. కానీ అందుకు అతని తండ్రి ఒప్పుకోడు. మొబైల్ వాడటానికి అతను పూర్తి వ్యతిరేకి. అందుకు ఒక బలమైన కారణం కూడా ఉంటుంది. అయినా తండ్రికి తెలియకుండా అతను ఫోన్ తీసుకుని, దీమాకి టచ్ లోకి వెళతాడు. అలా దీమా .. వాసు మధ్య పరిచయం మొదలై ప్రేమగా మారుతుంది. ఒకానొక సందర్భంలో వాళ్లు తమ లవ్ స్కోర్ చెక్ చేసుకుంటారు. లవ్ స్కోర్ చాలా తక్కువగా ఉండటంతో, వాసుకి దీమా బ్రేకప్ చెబుతుంది. తన ప్రేమలో లోపం లేదనీ, ఆ యాప్ లోనే లోపం ఉందని వాసు భావిస్తాడు. ఆ విషయాన్ని నిరూపిస్తానని సూర్యతో ఛాలెంజ్ చేస్తాడు. ఆ ప్రయత్నంలో అతనికి ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి? అనేదే కథ. ఇప్పటికే లెక్కలేనన్ని యాప్ లు స్మార్ట్ ఫోన్ లను వెతుక్కుంటూ వస్తున్నాయి. స్మార్టు ఫోన్ ఉంటే చాలు అన్ని రకాల వ్యవహారాలు అందుబాటులో ఉన్నట్టే. అలా ఇద్దరు వ్యక్తుల మధ్య గల ప్రేమను కొలిచే యాప్ కూడా 2040 కాలం నాటికి రావచ్చునీ .. అలాంటి ఒక యాప్ వస్తే ఎలా ఉంటుందనే ఊహకు దృశ్య రూపమే ఈ సినిమా. 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' పేరుతో దర్శకుడు ఈ కథను తయారు చేసుకున్నాడు. ఒకప్పటి ప్రేమలు వేరు .. అప్పటి పరిస్థితులు వేరు. కాలం మారిపోయింది .. మనుషులు మారిపోయారు .. ప్రేమకు అర్థాలు – నిర్వచనాలు మారిపోయాయి. ఇప్పటికే విడిపోవడం .. మరిచిపోవడం అనేవి చాలా వేగంగా జరుగుతూ వస్తున్నాయి. 2040 నాటికి యూత్ లైఫ్ స్టైల్ ఎలా ఉంటుంది? ప్రేమికుల ధోరణి ఎలా ఉంటుంది? ప్రేమలు ఎలా ఉంటాయి? అనే ఒక అంశం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. హీరో తన తండ్రికి ఇచ్చిన మాటను పక్కన పెట్టేసి యాప్ వైపు రావడం .. ప్రేమను యాప్ ఎప్పుడూ కొలవలేదని నిరూపిస్తానని విలన్ తో ఛాలెంజ్ చేయడంతో, సెకండాఫ్ పై అందరిలో అంచనాలు పెరుగుతాయి. అయితే తాను అనుకున్నది సాధించడానికి హీరో అనుసరించే మార్గం అంత ఆసక్తికరంగా అనిపించదు. అతను చేసే ప్రయత్నాలు కుతూహలాన్ని రేకెత్తించవు. ఒక చిన్న ఫ్లాష్ బ్యాక్ .. అందుకు సంబంధించిన ఎమోషన్ తప్ప, ఈ కథలో కదిలించే అంశాలేవీ లేవు. ఫస్టాఫ్ లోని కామెడీయే అంతంత మాత్రంగా ఉందనుకుంటే, సెకండాఫ్ లో కామెడీ మరింత బలహీనపడుతుంది. ప్రేమకథలకు ఫీల్ గుడ్ సాంగ్స్ ప్రాణమని చెబుతుంటారు. కానీ 2040 నాటికి పాటలు ఇలాగే అర్థం లేకుండా .. అర్థం కాకుండా ఉంటాయనుకున్నారేమో అలాగే కొనసాగుతూ వెళతాయి. కృతి శెట్టి నటన విషయం పక్కన పెడితే, అంతకుముందు సినిమాలలో మాదిరిగా ఆమెను అందంగా చూపించలేకపోయారు.

ప్రదీప్ .. ఎస్ జె సూర్య నటన ఓకే. ఫొటోగ్రఫీ ఫరవాలేదు. బాణీలు పెద్దగా ఆకట్టుకోలేదు. నేపథ్య సంగీతం .. ఎడిటింగ్ ఓ మాదిరిగా అనిపిస్తాయి. మనసులోని ప్రేమ గాఢతను కొలిచే ఒక యాప్ వస్తే ఎలా ఉంటుంది? అనే విఘ్నేశ్ శివన్ ఆలోచన బాగానే అనిపిస్తుందిగానీ, ఆ ఆలోచనకు దృశ్య రూపాన్ని ఇవ్వడంలో ఆయన పూర్తిస్థాయిలో సక్సెస్ కాలేకపోయారని చెప్పాలి. ఒకే పాయింట్ చుట్టూ తిరుగుతూ ఈ కథ ప్రేక్షకుల సహనానికి పరీక్షపెడుతుంది.

## జాన్వీ కపూర్ పెళ్లి వార్తలపై
# తండ్రి బోనీ కపూర్ స్పందన

ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్, వ్యాపారవేత్త శిఖర్ పహారియాల పెళ్లిపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి నిర్మాత బోనీ కపూర్ తెరదించారు. జాన్వీ ప్రస్తుతం పెళ్లి చేసుకునే ఉద్దేశంలో లేదని, వస్తున్న వార్తలన్నీ పుకార్లేనని ఆయన తేల్చి చెప్పారు. వీరిద్దరూ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో లేదా తిరుమల శ్రీవారి సన్నిధిలో వివాహం చేసుకోబోతున్నారంటూ కొంత కాలంగా నెట్టింట పెద్ద ఎత్తున వార్తలు హల్చల్ చేస్తున్నాయి. ఈ తరుణంలో బోనీ కపూర్ ఇచ్చిన క్లారిటీతో ఈ పుకార్లకు ప్రస్తుతానికి బ్రేక్ పడినట్లయింది.వ్యక్తిగత విషయాలను పక్కన పెడితే, జాన్వీ కపూర్ తన కెరీర్‌లో అత్యంత కీలక దశలో ఉన్నారు. ముఖ్యంగా టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో ఆమె బిజీగా గడుపుతున్నారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన ఆమె నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది'పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా 2026 జూన్ నెలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. శిఖర్ పహారియాతో తనకున్న బంధం గురించి గతంలో మాట్లాడిన జాన్వీ, అతని ఉనికి తనకు ఎంతో ధైర్యాన్ని మరియు భద్రతను ఇస్తుందని ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఆమె తన పూర్తి దృష్టిని సినిమాలపైనే కేంద్రీకరించినట్లు ఆమె తండ్రి మాటలను బట్టి అర్థమవుతోంది.





## వైరల్ అవుతున్న త్రిష పోస్ట్

నటి త్రిష పుట్టినరోజు వేడుకలు, ఆమె తాజా సోషల్ మీడియా పోస్టులు ప్రస్తుతం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సోమవారం తన పుట్టినరోజును పురస్కరించుకుని అభిమానులు, సినీ ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలపడంపై త్రిష తాజాగా స్పందించారు. తనపై చూపిస్తున్న అపారమైన ప్రేమకు ధన్యవాదాలు తెలుపుతూ, ఇంతటి ఆదరణ పొందినందుకు ఎంతో సంతోషంగా ఉన్నానని ఆమె తన ఇన్‌స్టా స్టోరీలో ఒక ప్రత్యేక నోట్‌ను పంచుకున్నారు. తిరుమల తనకు అత్యంత ఇష్టమైన ప్రదేశమని ఆమె పేర్కొన్నారు. త్రిష షేర్ చేసిన తిరుమల వీడియోలు వైరల్ అవుతున్నాయి.
మరోవైపు, త్రిష పుట్టినరోజు సందర్భంగా పలువురు సెలబ్రిటీలు చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. నటి రాధిక, వరలక్ష్మి శరత్‌కుమార్, ఛార్మి, మంచు లక్ష్మి వంటి వారు ఆమెకు విషెస్ తెలుపుతూ, ఈ ఏడాది పుట్టినరోజు ఆమెకు ఒక అద్భుతమైన కానుకను ఇచ్చిందని, ఇది ఆమె జీవితంలో చిరస్థాయిలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల వెనుక రెండు రోజుల క్రితం వెలువడిన తమిళనాడు ఎన్నికల ఫలితాల ప్రభావం కూడా ఉంది. విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ 108 స్థానాలను కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో, త్రిషకు ఈ పుట్టినరోజు అత్యంత ప్రత్యేకంగా నిలిచిందనే చర్చ నడుస్తోంది. విజయ్ ప్రభుత్వంలో త్రిష కీలక పాత్ర పోషించబోతోందనే చర్చ జరుగుతోంది.



## ప్రేక్షకులకు అబద్ధం చెప్పకూడదు: 'అగ్లీ స్టోరీ'పై అవికా గోర్

'చిన్నారి పెళ్లికూతురు', 'ససురాల్ సిమర్ కా' వంటి సీరియల్స్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొంది, ఉయ్యాల జంపాల వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి.. అవికా గోర్. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా తెలుగు చిత్రం 'అగ్లీ స్టోరీ'. తాజాగా ఈ చిత్రం గురించి అవికా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సినిమా విషపూరిత (టాక్సిక్) ప్రేమకథలను గ్లామర్‌గా చూపించబోదని, వాటి వాస్తవ పరిణామాలను మాత్రమే ఆవిష్కరిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అవికా గోర్ మాట్లాడుతూ, "టాక్సిక్ బంధాలను ఆకర్షణీయంగా చూపించే ఉద్దేశం మాకు లేదు.

అలాంటి సంబంధాలు ఒక వ్యక్తిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వాస్తవికంగా చూపించాలనుకున్నాం. అందుకే దానివల్ల కలిగే అసౌకర్యం, గందరగోళం, భావోద్వేగ నష్టం వంటి పర్యవసానాలపైనే దృష్టి సారించాం. పైకి అది అభిరుచిలా కనిపించినా, అది ఆరోగ్యకరం కాదనే సత్యాన్ని మా కథ చెబుతుంది" అని వివరించారు. కథ చెప్పడంలో ప్రేక్షకులకు నిజాయతీగా ఉండటమే నటిగా తన బాధ్యత అని ఆమె అన్నారు. "ప్రేక్షకులకు అబద్ధం చెప్పకూడదు. ఈ కథ ఆ పని చేయదని నేను నమ్ముతున్నాను" అని అవికా తెలిపారు. ప్రణవ్ స్వరూప్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ థ్రిల్లర్ మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. రియా జియా ప్రొడక్షన్స్ పతాకంపై సిహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ నిర్మించిన ఈ చిత్రంలో రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా, ప్రజ్ఞా నయన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించగా, శ్రీ సాయి కుమార్ దార సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు.

# 'ఎల్లమ్మ'లో హీరోయిన్ ఫిక్స్ ..

**మృణాల్ ఠాకూర్ ఎంట్రీతో వేణు యెల్దండి రెండో సినిమాపై పెరుగుతున్న అంచనాలు**

'బలగం' వంటి హృదయాన్ని తాకే ఫ్యామిలీ ఎమోషనల్ చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన దర్శకుడు వేణు యెల్దండి తన రెండో సినిమాతో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'ఎల్లమ్మ' అనే ప్రత్యేకమైన టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా హీరోయిన్ ఎంపికపై సాగుతున్న ఉత్కంఠకు ఇప్పుడు తెరపడుతున్నట్లు సమాచారం.తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ సినిమాలో నటనకు అత్యంత ప్రాధాన్యం ఉన్న పాత్ర కోసం దర్శకుడు చాలా జాగ్రత్తగా హీరోయిన్‌ను ఎంపిక చేయాలని భావించారు.తెలంగాణ వార్తలుప్రారంభంలో ఈ పాత్ర కోసం సాయి పల్లవిను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. అయితే డేట్స్ సమస్యల కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆ తరువాత కీర్తి సురేష్ పేరు బలంగా వినిపించింది. ఒక దశలో ఆమె ఎంపిక దాదాపు ఖాయమని కూడా ప్రచారం జరిగింది. వీరితో పాటు శృతి హాసన్, భాగ్యశ్రీ బోర్సే, కన్నడ నటి రుక్మిణి వసంత్ పేర్లు కూడా పరిశీలనలోకి వచ్చాయి.అయితే తాజా సమాచారం ప్రకారం 'సీతా రామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ ఈ పాత్రకు దాదాపు ఫైనల్ అయినట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. భావోద్వేగ సన్నివేశాల్లో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకునే మృణాల్ ఈ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని చిత్రబృందం భావిస్తోంది.ఇక ఈ చిత్రంలో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, ఫేమస్ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. 'పార్శి' అనే శక్తివంతమైన పాత్రలో ఆయన కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో ఆయన లుక్‌కు మంచి స్పందన వచ్చింది. అంతేకాదు, ఈ చిత్రానికి సంగీతాన్ని కూడా ఆయనే అందిస్తున్నారు. 'ఎల్లమ్మ' సినిమా తెలంగాణ సంప్రదాయాలు, జానపద కళలు, ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన కథగా రూపొందుతోంది. గ్లింప్స్‌లో చూపించిన వేప ఆకులు, పసుపు, కుంకుమ, గజ్జెల శబ్దాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రాన్ని దిల్ రాజు, శిరీష్‌లు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. హీరోయిన్ ఎంపికపై అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే షూటింగ్ పూర్తి స్థాయిలో ప్రారంభం కానుంది. తెలుగుతో పాటు ఇతర దక్షిణాది భాషల్లోనూ పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.



## బర్త్‌డే స్పెషల్.. శివకార్తికేయన్ 'సియోన్' నుంచి
# భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'సియోన్' (రావఎశీఅ) నుంచి తాజాగా అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే పుట్టినరోజును పురస్కరించుకుని, చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ స్పెషల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో భాగ్యశ్రీ అచ్చమైన గ్రామీణ యువతిగా, నీలి రంగు చుడిదార్ ధరించి, నుదుట కుంకుమ మరియు జడలో మల్లెపూలతో ఎంతో సహజంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆమె చేతిలో నెమలి ఈక పట్టుకుని సీరియస్ లుక్‌తో ఎవరినో హెచ్చరిస్తున్నట్లుగా ఉన్న హావభావాలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. గాజుల దుకాణం నేపథ్యంలో ఉన్న ఈ లుక్ చూస్తుంటే ఇది పక్కా విలేజ్ బ్యాక్‌డ్రాప్ మాస్ ఎంటర్‌టైనర్ అని స్పష్టమవుతోంది. లెజెండరీ నటుడు కమల్ హాసన్ తన సొంత బ్యానర్ రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్‌పై ఆర్. మహేంద్రన్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టార్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం శివకార్తికేయన్ కెరీర్‌లో మరో విభిన్నమైన ప్రయత్నంగా నిలవనుంది. తెలుగులో 'మిస్టర్ బచ్చన్' సినిమాతో గుర్తింపు పొందిన భాగ్యశ్రీ బోర్సేకు ఇది కోలీవుడ్‌లో భారీ ప్రాజెక్ట్ కాగా, ఈ చిత్రం 2026 అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.





# జోస్యం ఫలించింది!

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ సరికొత్త చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. అందరి అంచనాల్ని తలక్రిందులు చేస్తూ అతిపెద్ద పార్టీగా అవతరించడంతో సినీ ప్రముఖుల నుంచి దళపతి విజయ్‌కి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అగ్ర కథానాయిక పూజాహెగ్డే ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ వీడియో వైరల్‌గా మారింది. త్వరలో విడుదల కాబోతున్న విజయ్ 'జన నాయగన్' చిత్రంలో పూజాహెగ్డే కథానాయికగా నటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ టైమ్‌లో తీసుకున్న ఓ సరదా వీడియోను పూజాహెగ్డే ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. ఇందులో ఆమె ఓ వైట్ బోర్డ్ మీద 'వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు?' అనే క్యాప్షన్‌ను రాసి దానిని పక్కనే ఉన్న విజయ్‌కి చూపిస్తూ సరదాగా కనిపిస్తున్నది. ఈ వీడియోను షేర్ చేసిన పూజాహెగ్డే 'నేను ఈ విజయాన్ని ముందే ఊహించాను. కలలు నిజం కావడం చాలా ఆనందంగా ఉంది విజయ్ సార్' అంటూ వ్యాఖ్యానించింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పూజాహెగ్డే జోస్యం ఫలించిందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com